సాక్షి 24|7

పశ్చిమగోదావరి


ఆదివారం
20-8-2017



తెరతరాల చరిత

- వెండితెర మారుతోంది
- టూరింగ్ టాకీస్ నుంచి మల్టీప్లెక్స్‌ల స్థాయికి
- రీల్ ప్రదర్శన నుంచి ఉపగ్రహ ప్రసారం వరకూ
- ఒకే థియేటర్‌లో నాలుగు స్క్రీన్లు
- ఫ్యాన్లకు బదులు సెంట్రల్ ఏసీలు
- ఆన్‌లైన్‌లోనే టికెట్ల విక్రయాలు
- ప్రేక్షకుడిపై పెనుభారం
- మూతపడిన సినిమా హాళ్లు
- వేలమంది ఉపాధిపై ప్రభావం

8,9లో



300	పదేళ్ల క్రితం థియేటర్లు
100	ప్రస్తుతం నడుస్తున్నవి
200	మూతపడినవి
2000	ఉపాధి కోల్పోయిన కార్మికులు

3లో

పాపం పద్మ!
వీడని అత్తింటి వివక్ష

10లో

అంతా వట్టిదేనా..!
మాటలకే ఆక్వా వర్సిటీ


ఆనంద ఫ్యాక్టరీ

'ఆనందో'ఖర్మ!

- మృత్యుద్వారం పునఃప్రారంభం!
- మొగల్తూరు ఆనంద ఫ్యాక్టరీలో భద్రతా చర్యలకు అనుమతి
- ప్రారంభమైన పనులు
- ఇక కార్యకలాపాల మొదలే తరువాయి

2లో



స్వాధీనం చేసుకున్న గంజాయిని పరిశీలిస్తున్న ఎక్సైజ్ అధికారులు

అమ్మపాలెంలో విచ్చలవిడిగా అమ్మకాలు

ఇంజినీరింగ్ విద్యార్థులే టార్గెట్

కళాశాలల సమీపంలోనే నిల్వలు

'సాక్షి', ఎక్సైజ్‌శాఖ సంయుక్త దాడులు

భారీ ఎత్తున సరుకు స్వాధీనం

సండే గంజాయ్!

సాక్షి ప్రతినిధి, ఏలూరు : జిల్లాలో గంజాయి అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ఇంజినీరింగ్ విద్యార్థులే టార్గెట్‌గా ఈ దందా నడుస్తోంది. ఏలూరు శివారు పెదవేగి మండలం అమ్మపాలెం దీనికి వేదికవుతోంది. ప్రతి ఆదివారం ఇక్కడకు విద్యార్థులు భారీగా వచ్చి గంజాయి కొనుగోలు చేస్తున్నట్టు సమాచారం. దీంతో ఈ దందాపై వచ్చిన సమాచారంతో 'సాక్షి' ఎక్సైజ్ అధికారులను అప్రమత్తం చేసింది. వారు 'సాక్షి' ప్రతినిధులతో కలిసి సంయుక్తంగా అమ్మపాలెంలో శనివారం దాడులు నిర్వహించారు. దీంతో భారీ ఎత్తున గంజాయి బయటపడింది. జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ

మిగతా 2వ పేజీలో ▶

పశ్చిమగోదావరి | ఆదివారం | ఆగస్టు | 20 | 2017 సాక్షి

సండే గంజాయ్!







ఏలూరు శివారు పెదవేగి మండలం అమ్మపాలెంలోకి వస్తున్న ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, గ్రామంలోని ఓ పాకలో తనిఖీలు చేస్తున్న ఎన్స్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ నాగేంద్ర, సోదాలో దొరికిన గంజాయి



దొరికిన గంజాయిని బయటకు తెస్తున్న సీఐ ధనరాజ్, సిబ్బంది

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం ఏజెన్సీ నుంచి జిల్లా మీదుగా గంజాయి అక్రమ రవాణా సాగుతోంది. ఈ అక్రమ రవాణాలో కీలకపాత్రదారులు జిల్లావారు కావడంతో గుట్టుచప్పుడు కాకుండా రాష్ట్ర సరిహద్దులు దాటుతోంది. అప్పుడప్పుడు పోలీసులకు వచ్చిన సమాచారంతో భారీగా గంజాయి పట్టుబడుతోంది. బయట నుంచి తీసుకువచ్చిన గంజాయిని చిన్నచిన్న పాకెట్లలో విక్రయిస్తున్నారు. చిన్న ప్యాకెట్ గంజాయి రూ.వంద వరకూ పలుకుతున్నట్టు సమాచారం.

బయట పడిందిలా..! పెదవేగి మండలంలో గంజాయికి అలవాటు పడ్డ ఓ యువకుడు ఇంట్లో వారి ఒత్తిడి మేరకు ఆ వ్యసనం మానివేసే యత్నం చేశాడు. దీంతో గంజాయిని అలవాటు చేసిన ముఠా ఇతనిపై దాడి చేయడంతోపాటు అతని కుటుంబసభ్యులపైనా దాడికి తెగబడింది. ఫలితంగా మనస్తాపానికి గురైన గంజాయి బాధితుడి తమ్ముడు గతనెలలో అత్మహత్యాయత్నం చేశాడు. దీంతో బాధితుడు 'సాక్షి'ని ఆశ్రయించాడు. ఈ విషయాన్ని 'సాక్షి' ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ టాస్క్‌ఫోర్స్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లింది.

నిఘా పెట్టి దాడి : 'సాక్షి' ఇచ్చిన సమాచారంతో అధికారులు కొన్ని రోజులుగా గంజాయి విక్రయ కేంద్రాలపై నిఘా పెట్టారు. శనివారం దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సురేష్‌బాబు, సీఐ ధనరాజుల ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ నాగేందర్‌తో కలిసి బృందంగా ఏర్పడి అమ్మపాలెంలో నాలుగు స్థావరాలపై దాడులు నిర్వహించారు. వీరంకి సత్యనారాయణ అనే వ్యక్తి ఇంట్లో ఐదు కిలోల గంజాయి బస్తాను స్వాధీనం చేసుకోగా పక్కనే ఉన్న ఇంట్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న గంజాయి ప్యాకెట్లు పటుబడ్డాయి. దాడుల సమయంలో నిందితులు లేకపోవడంతో కేసు నమోదు చేశారు. వారిని అదుపులోకి తీసుకోవాలని నిర్ణయించారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల నుంచి ఇక్కడికి తీసుకువచ్చి అమ్ముతున్నట్టు విచారణలో తేలింది.

సిగరెట్లలో కూరి..

హైదరాబాద్‌లో డ్రగ్స్ దందా పద్ధతిలోనే ఇక్కడ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి విక్రయాలు సాగుతున్నట్టు సమాచారం. ఇంజినీరింగ్ కళాశాలకు దగ్గరలోనే ఈ విక్రయ స్థావరాలు ఉన్నాయి. ప్రతి శనివారం, ఆదివారం విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ ప్రాంతానికి గంజాయి కొనుగోలు చేస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు. ఏలూరు ఆర్ఆర్ పేటలోని ఒక హోటల్ వద్ద ఉన్న బంకులో సిగరెట్ ఖాళీ కవర్లు అమ్ముతున్నట్టు సమాచారం. గంజాయిని కొనుగోలు చేసి దాన్ని పొడిగా మార్చి సిగరెట్ ఖాళీ కవర్లలో దీన్ని కూరి తాగుతున్నట్టు తెలిసింది. సిగరెట్ ధరలోనే గంజాయి కూడా అందుబాటులో ఉండటం, మత్తు ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు దీనికి అలవాటు పడుతున్నట్టు సమాచారం.

'ఆనందో'ఖర్మ!

నరసాపురం, మొగల్తూరు :

నిండా 30 ఏళ్ల నిండని యువకులను బలిగొన్న ఆ మృత్యుద్వారం తెరుచుకోబోతుందా..! దీనికి సర్కారు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందా..! అంటే జరుగుతున్న పరిణామాలు చూస్తే అవుననే సమాధానం వస్తోంది. మొగల్తూరు ఆనంద ఫ్యాక్టరీలో దుర్ఘటన జరిగి ఐదునెలలు గడవకముందే అందులో భద్రతా చర్యలకు అధికారులు అనుమతులు ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. యాజమాన్యం చేపట్టే పనులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అసలేం జరిగింది...!

ఈ ఏడాది మార్చి 30న నరసాపురం తీర ప్రాంతం గజగజ వణికిపోయింది. మొగల్తూరు మండలం నల్లవారితోటలోని ఆనంద రొయ్యల ఫ్యాక్టరీలో వ్యర్థాలను నిల్వ ఉంచే ట్యాంకును శుభ్రం చేస్తుండగా అందులో విడుదలైన విషవాయువుకు ఐదుగురు యువకులు బలయ్యారు. మృత్యుఒడికి చేరారు. ప్రమాదంలో నరసాపురం మండలం సీతారామపురం గ్రామానికి చెందిన ఈగ ఏడుకొండలు(22). మొగల్తూరు కట్టుకాలువకు చెందిన తోట శ్రీనివాస్(30), నల్లంవారితోటకు చెందిన నల్లం ఏడుకొండలు(22), మొగల్తూరు మండలం కాళీపట్నంకు చెందిన జక్కంశెటి ప్రవీణ్(23), మొగల్తూరు మండలం మెట్టిరేవుకు చెందిన బొడ్డు రాంబాబు(22) ప్రాణాలు విడిచారు. దీంతో గ్రామస్తుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఫ్యాక్టరీ యజమానులపై చర్యలు తీసుకోవాలని, ఫ్యాక్టరీ కార్యకలాపాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మృతదేహాలతో ఫ్యాక్టరీ వద్ద ఆందోళన చేపట్టారు. వైఎస్సార్ సీపీ, వామపక్షాలతోపాటుగా ప్రజలు, రైతులు, మత్స్యకారులు ఇలా.. అంతా ఏకమై నినదించారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. అసెంబ్లీ సమావేశాల్లోనూ ప్రకంపనలు పుట్టించింది.

ఫ్యాక్టరీ తెరిచేందుకు సన్నాహాలు

ప్రమాదం జరిగి ఐదునెలలు కూడా ఇంకా పూర్తి కాకుండానే ఫ్యాక్టరీ తెరిచే సన్నాహాలు మొదలయ్యాయి. ఫ్యాక్టరీ యాజమాన్యం భద్రతా చర్యలు చేపట్టని కారణంగానే ప్రమాదం జరిగిందని తేల్చి చేతులు దులుపుకున్న ప్రభుత్వం ఫ్యాక్టరీని తిరిగి తెరిపించేందుకు అనుమతులు ఇచ్చింది. ఫ్యాక్టరీలో భద్రతా చర్యలకు సంబంధించిన పనులు చేపట్టడానికి కలెక్టర్ కాటంనేని భాస్కర్ అనుమతి ఇచ్చారు. దీంతో శనివారం ఫ్యాక్టరీ



మొగల్తూరులోని ఆనంద ఫ్యాక్టరీలో రంగులు వేస్తూ.. ఫ్లోర్ శుభ్రపరుస్తున్న దృశ్యం

యాజమాన్యం మొదటి దశగా మరమ్మతులు చేపట్టింది. ఇక రెండో దశలో ఫ్యాక్టరీ వ్యవహారాలు పునఃప్రారంభించడమే తరువాయి. ఇది లాంఛనమేనని వచ్చే నెలలో ఫ్యాక్టరీ ప్రారంభమవుతుందని చెబుతున్నారు.

ఘోరం జరిగినప్పుడు హడావుడి

తుందుర్రు ఆక్వా ఫుడ్‌పార్క్‌ను వ్యతిరేకిస్తూ.. ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చేస్తున్న క్రమంలో మొగల్తూరు రొయ్యల ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం ప్రభుత్వ వెన్నులో చలిపుట్టించింది. ప్రభుత్వం తరపున మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు మొగల్తూరు వచ్చి బాధితులను, ఆందోళనకారులను చల్లబరిచే యత్నంచేశారు. మృతుల కుటుంబాలకు పరిహారం ఇస్తామని ప్రకటించారు. మంత్రులే దగ్గరుండి మృతదేహాలకు పోస్టుమార్టం చేయించారు. ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. 304 ఏ సెక్షన్ ప్రకారం.. ఫ్యాక్టరీ యజమానులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేస్తామని అప్పటి ఎస్పీ భాస్కర్‌భూషణ్ ప్రకటించారు. ఈ హడావుడి చూసి కాలుష్య ఫ్యాక్టరీ గ్రామం నుంచి వెళ్లిపోతుందని స్థానికులు సంబరపడ్డారు. సీన్ కట్ చేస్తే.. రోజులు గడిచాయి. దుర్ఘటన జరిగిన రోజు ఒక విధంగా మాట్లాడిన మంత్రులు, ఎమ్మెల్యేలు మాట మార్చారు. అసెంబ్లీలో ఈ అంశంపై అప్పటికి కార్మికశాఖ మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడు నిబంధనల మేరకే మొగల్తూరు ఫ్యాక్టరీ పని చేస్తోందని ప్రకటించారు. తుందుర్రు ఫ్యాక్టరీతో సహా ఆనంద ఫ్యాక్టరీకూడా అసలు కాలుష్య కారకమైనది కాదని బుకాయించారు. ఫోరెన్సిక్ నివేదికలోనూ ఐదుగురు ప్రాణాలు పోవడానికి అమ్మోనియా గ్యాస్ ప్రభావమే కారణమని తేలినా.. ప్రభుత్వ మొండి వైఖరి మారలేదు. ఫ్యాక్టరీ యజమాన్యంలో ఒక్కరిని మాత్రమే అరెస్ట్ చూపించి చేతులు దులుపుకుంది. ఇప్పుడు మళ్లీ ఫ్యాక్టరీని తెరిచేందుకు అనుమతిస్తోంది.

భద్రతపై అనుమానాలు

ఇప్పుడు మళ్లీ ఫ్యాక్టరీ తెరిస్తే కార్మికుల ప్రాణాలు భద్రమేనా అనే అనుమానాలు స్థానికులను వెంటాడుతున్నాయి. భద్రతకు హామీ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇస్తుందా? పటిష్ట చర్యలు తీసుకుంటుందా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

గొంతేరుపై మళ్లీ కాలుష్య వల!

ఆనంద ఫ్యాక్టరీలో ప్రమాదానికి కారణమైన ట్యాంకు గొట్టాలు నేరుగా గొంతేరు డ్రెయిన్‌లో కలిపి ఉన్నాయి. ఈ విషయాన్ని ప్రమాదం జరిగిన తరువాత వైఎస్సార్ సీపీ జిల్లా నాయకత్వం స్వయంగా ఇక్కడకు వచ్చి మీడియా ముందు బట్టబయలు చేసింది. ఫ్యాక్టరీ ప్రారంభం నుంచీ వ్యర్థాలను నేరుగా గొంతేరు డ్రెయిన్‌లో కలుపుతున్నారు. దీంతో డ్రెయిన్ కలుషితమవుతోంది. ఫ్యాక్టరీ మూతపడిన ఈ ఐదు నెలల్లో స్థానికంగా గొంతేరు డ్రెయిన్ నీరు స్వచ్ఛంగా మారడమే కాకుండా మత్స్యసంపద విపరీతంగా పెరిగింది. ఇప్పుడు మళ్లీ ఫ్యాక్టరీ ప్రారంభమైతే యాజమాన్యానికి మరో అవకాశం లేదు. కచ్చితంగా వ్యర్థాలను మళ్లీ గొంతేరు డ్రెయిన్‌లోనే కలపాలి. లేదంటే తుందుర్రులో చెబుతున్నట్టు సముద్ర ప్రాంతానికి పైప్‌లైన్‌లు లాంటివి వేస్తారా? అసలు ఫ్యాక్టరీ లోపల ఎలాంటి భద్రతా చర్యలు చేపడతారనే దానిపై స్పష్టతలేదు.

కమిటీ ఏదీ?

మరోవైపు ప్రమాదం జరిగిన తరువాత కొత్తగా కార్మికశాఖను అలంకరించిన జిల్లా నేత పితాని సత్యనారాయణ ఈ ప్రమాదంపై కమిటీ వేస్తానని ప్రకటించారు. మళ్లీ అలాంటి ఊసేలేదు. స్థానికులతో ఇంత వరకూ మాట్లాడిన పాపాన పోలేదు. ఇంత ఘోరం జరిగిన తరువాత కుడా స్థానికులతోనూ, రాజకీయ పక్షాల నేతలు, రైతులతోనూ ఎలాంటి సంప్రదింపులు జరుపకుండా మొగల్తూరు ఫ్యాక్టరీని మొండిగా తెరిపింపించే ప్రయత్నం చేయడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

పత్తాలేని ఫైబర్ గ్రిడ్

- అంచనాలకు ఆమడ దూరంలో ఫైబర్ గ్రిడ్ కనెక్షన్లు
- జిల్లాలో ప్రారంభమై నెలలు గడుస్తున్నా ప్రగతి శూన్యం
- ధరాభారంతో వినియోగదారుల వెనుకడుగు
- అదనపు భారంగా టిక్ బాక్సులు
- అరకొరగా సాంకేతిక సిబ్బంది



భీమవరం:

ప్రతి ఇంటికి ఫైబర్.. అతి తక్కువ ధరకే కేబుల్ టీవీ, ఫోన్, ఇంటర్నెట్ ఇది ప్రభుత్వ నినాదం. ఫైబర్ గ్రిడ్‌ను అట్టహాసంగా ప్రారంభించినా ఫలితాలు అందుకోవడంలో ఆమడదూరంలో నిలిచిపోయింది. ఆప్టికల్ ఫైబర్ కేబుల్ (ఓఎఫ్‌సీ) ద్వారా పలు సేవలు అందించాలనేది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. అయితే ఈ పథకం ఆచరణలో లోపాలు, అవరోధాలతో ముందుకు కదలని పరిస్థితి. ఏడాదిగా ఫైబర్ గ్రిడ్ ద్వారా సేవలందించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దశల వారీగా సేవలను ముందుకు తీసుకువచ్చింది. దీనిలో భాగంగా ట్రిపుల్ ప్లే సర్వీసును కేవలం రూ.149కే వినియోగదారుడికి అందిస్తామని భారీ ఎత్తున ప్రకటనలు గుప్పించింది. ఈ పథకంపై వినియోగదారులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. తక్కువ ధరకే మూడు రకాల సేవలు ముంగిట్లోకి వస్తాయని ఆశపడ్డారు. కానీ ఆశలు అడియాశలైపోయాయి.

మూడు దశల్లో సేవలందించాలని..

గతేడాది విశాఖలో ఓఎఫ్‌సీ సేవలను ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లోని ఎంఎస్‌ఓలతో సేవలు అందించడానికి సీఎం చంద్రబాబు సమక్షంలో విశాఖలో ఒప్పందాలు జరిగాయి. మూడు దశల్లో రాష్ట్రవ్యాప్తంగా సేవలు విస్తరిస్తామని ప్రభుత్వం చెప్పింది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లను అనుసంధానం చేస్తూ ఓఎఫ్‌సీ ద్వారా సేవలందించాలనేది ఏపీ ఫైబర్ గ్రిడ్ ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ ధ్యేయం. ఈ దిశగానే తొలి దశలో ఉత్తరాంధ్రలో సేవలను ప్రారంభించింది. ఆ తర్వాత రెండో దశలో మన జిల్లాలో తొలిసారిగా భీమవరంలో సేవలను ప్రారంభించింది. విశాఖ ప్రధాన కేంద్రంగా సేవలందించే ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ సంస్థ ఆ దిశగా పనులు ప్రారంభించింది. అక్కడి నుంచి స్థానిక ఎంఎస్‌ఓలు వినియోగదారులకు సేవలందించాలనేది ఈ సంస్థ ధ్యేయం. ఇక్కడవరకూ బాగానే ఉంది. అక్కడి నుంచి అసలు కష్టాలు ప్రారంభమయ్యాయి.

ఇలాగైతే మెరుగు

ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ సంస్థ పాతకాలం నాటి పరిజ్ఞానాన్ని వినియోగిస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. తీగలు, స్తంభాలు కాకుండా బ్రాడ్‌బ్యాండ్ ద్వారా ఈ సేవలను విస్తరించి ఉంటే ప్రసారాలకు ఆటంకం లేకుండా ఉండేది. స్థానికంగా ఉన్న ఆపరేటర్లు బ్రాడ్‌బ్యాండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సేవలను అందిస్తున్నారు. ఇప్పుడున్న టెక్నాలజీకి అవసరమైన సాంకేతిక సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి. పోటీ సంస్థలకు అనుగుణంగా ప్యాకేజీలను సవరించాలి. వాణిజ్య కోణంలో కాకుండా సేవా దృక్పథంతో తక్కువ లాభంతో సేవలందించడానికి సంస్థ ముందుకు రావాలి. మూడు సేవలతో తక్కువ ధరలకు సేవలందించేటప్పుడు కేవలం ఇంటింటికి ఓఎఫ్‌సీ ద్వారా ఎక్కువ బ్యాండ్ విడ్త్‌తో సేవలందిస్తే ప్రయోజనం చేకూరుతుందని వినియోగదారులు చెబుతున్నారు.

ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ ఏం చెబుతోంది?

టిక్ బాక్స్ ద్వారా ట్రిపుల్ ప్లే సర్వీసులు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఏపీఎస్‌ఎఫ్‌ఎల్) చెబుతోంది. టిక్ బాక్స్ ఖరీదు సుమారు రూ.4,500. దీనిలో ఫ్రీ టు ఎయిర్ చానల్స్, టెన్ ఎంబీపీఎస్ ఇంటర్నెట్, ఫోన్ సౌకర్యం రూ.149కే అందిస్తామంటోంది. ఇప్పటికే సెటాప్‌బాక్స్‌లకు రూ.2,500 ఖర్చుచేసిన వినియోగదారులకు తిరిగి రూ.4,500 పెట్టుబడి పెట్టడం భారంగా మారింది. టిక్ బాక్స్‌ను వాయిదాల పద్ధతిలో అందిస్తామని చెబుతోంది. కేబుల్ కనెక్షన్‌కు రూ.150, టిక్ బాక్స్ వాయిదా రూ.100, టాక్స్ రూ.25 మొత్తం రూ.275 అవుతుంది. అయితే స్థానికంగా ఉన్న కేబుల్ ఆపరేటర్లు రూ.150 నుంచి రూ.200కే హెచ్‌డీ ఛానల్స్ అందిస్తున్నారు. ఇంటర్నెట్ విషయానికొస్తే 10 ఎంబీపీఎస్ స్పీడ్‌తో 5 జీబీ మాత్రమే ఇస్తానంటోంది. కాల్స్‌కు చార్జీలు అదనం. దీంతో ఫైబర్ కనెక్షన్‌పై వినియోగదారులు ఆసక్తి చూపడటం లేదు. దీంతో ఇప్పటివరకూ జిల్లావ్యాప్తంగా కేవలం వందల్లో ఓఎఫ్‌సీ కనెక్షన్లు ఇచ్చినట్టు తెలుస్తోంది. కొంచెం ధర ఎక్కువైనా నాణ్యమైన సేవలను వినియోగదారులు కోరుకుంటున్నారు. దీంతో ఏపీ ఫైబర్ గ్రిడ్ సేవలకు ఆదరణ కరువైంది. దీనికి తోడు ఫైబర్ గ్రిడ్ విశాఖ కేంద్రంగా పనిచేస్తుంది. తరుచూ ప్రసారాలకు అంతరాయం కలుగుతుంది. ఈ సమస్యలను అధిగమించడానికి అవసరమైన సాంకేతిక సిబ్బందిని ఇప్పటివరకూ ఏర్పాటు చేసుకోలేదు. ప్రభుత్వం ఒత్తిడి కారణంగా అధికారులు బలవంతంగా సేవలు వినియోగదారులపై రుద్దడానికి ప్రయత్నిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

వేళ్లూనుకున్న ఎంఎస్‌ఓలు

25 ఏళ్ల కేబుల్ వ్యవస్థ ఇంటింటికి వేళ్లూనుకుంది. చిన్నగా ప్రారంభమైన కేబుల్ వ్యవస్థ దినదినాభివృద్ధి చెందుతూ నాణ్యమైన సేవలు అందిస్తూ ఒక పరిశ్రమగా ఆవిర్భవించింది. ఈ నేపథ్యంలో ఖాతాదారులకు మెరుగైన సేవలు, సరసమైన ధరలకు అందిస్తూ ఖాతాదారుల మనసులను చూరగొంది. మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో ఎక్కువ చానల్స్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అందిస్తోంది. కేబుల్ టీవీ ఆపరేటర్ల వరకూ పరిస్థితి ఇలా ఉంటే. ఇంటర్నెట్ సేవల్లో కూడా స్థానిక ఆపరేటర్లు గణనీయంగా పెరిగారు. ఏలూరు నగరం, భీమవరం, తణుకు వంటి పట్టణాల్లో పది మంది వరకూ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు సేవలు అందిస్తున్నారు. ఆపరేటర్ల మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో ధరలు కూడా తక్కువగా ఉన్నాయి. ఇక ఫోన్ గురించి చెప్పనవసరం లేదు. ఇంటికి ఐదు నెట్‌వర్క్‌ల ఫోన్‌లు అందుబాటులో ఉన్నాయి.

‘నా బిడ్డ ఎక్కడుందో.. ఎలా ఉందో..’

- కుమార్తె అదృశ్యంపై ఆందోళనలో తల్లిదండ్రులు
- 44 రోజులక్రితం బాలిక అదృశ్యం
- రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలి విచారణ
- దర్యాప్తు వేగవంతం చేయాలని పోలీసులకు ఆదేశం

ఆచంట :

‘నా బిడ్డ చెప్పాపెట్టకుండా వెళ్లిపోయి 44 రోజులైంది.. ఎక్కడుంతో ఎలా ఉందో తెలియడం లేదు.. తిండి కూడా తినాలనిపించడంలేదు.. వెతకని చోటులేదు..మొక్కని దేవుడు లేడు.. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.. మీరైనా నా బిడ్డ ఆచూకీ తెలుసుకుని తీసుకురండమ్మా..’ అంటూ ఓ తల్లి గుండె లవిసేలా మహిళా కమిషన్ సభ్యుల ఎదుట బోరుమంది. వివరాల్లోకి వెళితే ఆచంట పంచాయతీ పోరకు చెందిన వేంద్ర శ్రీనివాసు, శ్రీదేవి దంపతుల కుమార్తె విజయభవాని (17) గత నెల 6న అదృశ్యమైంది. తండ్రి టైలరింగ్ చేసుకుంటూ గుంటూరులో ఉంటుండగా, తల్లి శ్రీదేవి ఉపాధి నిమిత్తం రెండేళ్ల క్రితం గల్ఫ్ దేశాలకు వెళ్లింది. దీంతో భవాని తాత, నానమ్మ సంరక్షణలో ఉంటోంది. ఇంటర్ వరకూ చదువిని భవాని ఆచంటలో టైలరింగ్ నేర్చుకుంటోంది. గతనెల 6న టైలరింగ్ షాపునకు వెళ్లిన భవాని సైకిల్‌కు తాళం వేసి బ్యాంకుకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. మరుసటి రోజు బంధువులు ఆచంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుంటూరు నుంచి తండ్రి రాగా ఇటీవల తల్లి గల్ఫ్ నుంచి వచ్చింది. వీరంతా దుర్గాభవాని కోసం కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు.

విచారణ చేపట్టిన మహిళా కమిషన్

భవాని అదృశ్యమైన విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి శనివారం గ్రామంలో బాధితులు, స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. ఎస్సై ఏజీఎస్ మూర్తి నుంచి కేసు దర్యాప్తు వివరాలు తీసుకున్నారు. ఎస్సై ఏజీఎస్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లకు సమాచారం ఇచ్చామని, కొందరు అనుమానితులను కూడా విచారించామని చెప్పారు. బాధిత కుటుంబానికి తాము అండగా ఉంటామని, భవానీని క్షేమంగా తీసుకువస్తామని మహిళా కమిషన్ సభ్యురాలు రాజ్యలక్ష్మి చెప్పారు. కేసు దర్యాప్తును ప్రతిష్టాత్మకంగా తీసుకుని వేగవంతం చేయాలని ఎస్సైను ఆదేశించారు. రాష్ట్ర కమిటీ, జిల్లా ఉన్నతాధికారులను కలిసి దర్యాప్తు వేగవంతానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోడూరు ఐసీడీఎస్ సీడీపీఓ సత్యకల్యాణి, టీడీపీ మండల మహిళా కమిటీ మాజీ అధ్యక్షురాలు చిలుకూరి సత్యవతి పాల్గొన్నారు.





విచారణ జరుపుతున్న అధికారులు, మహిళా కమిషన్ సభ్యురాలు, మహిళా కమిషన్ సభ్యురాలి ఎదుట రోదిస్తున్న బాలిక తల్లి శ్రీదేవి

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



తాడేపల్లిగూడెం రూరల్ : పట్టణంలోని తణుకు రోడ్డు షణ్ముఖ వైన్స్ ఎదురుగా బల్లపై గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు పట్టణ పోలీసులు తెలిపారు. మృతునికి 32 ఏళ్ల వయసు ఉంటుందని చెప్పారు. మృతుని వివరాలు తెలిసిన వారు తమను సంప్రదించాలని కోరారు. హెచ్‌సీ వైవీ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర సరిహద్దులో విజిలెన్స్ తనిఖీలు

జీలుగుమిల్లి: రాష్ట్ర సరిహద్దు జీలుగుమిల్లి ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద విజిలెన్స్ అధికారులు వారాంతపు తనిఖీల్లో భాగంగా శనివారం వాహనాలు తనిఖీ చేశారు. పన్ను చెల్లించకుండా నడుస్తున్న వాహనచోదకుల నుంచి రూ.1,73,850 అపరాధ రుసుం వసూలు చేశామని విజిలెన్స్ తహసీల్దార్ వి.శైలజ తెలిపారు. విజిలెన్స్ ఎస్సై కె.ఏసుబాబు, ఎఫ్‌ఎస్‌ఓ వి.ధర్మారావు , నారాయణ, ధర్మారావు, రెహమత్, రాజు ఉన్నారు.

పాపం పద్మ!

- వీడని అత్తింటి వివక్ష
- పోరాడుతున్నా కనికరించని వైనం
- తల్లీబిడ్డలను పట్టించుకోని కుటుంబం



మలసానికుంటలో పద్మ ఇంటి తలుపులు తెరుస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

దేవరపల్లి : అమ్మాయి పుట్టిందన్న సాకుతో భర్త, అత్తమామలు చూపుతున్న వివక్షపై పోరాడుతున్న ఆ తల్లికి మోక్షం కలగడం లేదు. పోలీసు కేసు నమోదై బాధితురాలికి మహిళా సంఘాలు, న్యాయస్థానం అండగా నిలిచినా ఆ కుటుంబం మాత్రం కనికరించడం లేదు. మూడు రోజులుగా వర్షంలో పసిబిడ్డతో తడుస్తూ వారి ఇంటి ముందే ఎదురు చూస్తున్న ఆమెను చూసి గ్రామస్తులు చలించిపోయారు. శనివారం సర్పంచ్ సాయంతో అత్తింటి తలుపు తెరిచి తల్లీబిడ్డలను లోనికి పంపారు. ద్వారకాతిరుమల మండలంలోని మలసానికుంటలో ఆడబిడ్డ పుట్టిందని గురజాల పద్మను భర్త సత్యనారాయణ, అత్తమామలు ఆదిలక్ష్మి, ఆంజనేయులు పట్టించుకోకుండా అదే గ్రామంలోని తమ పొలంలోని ఇంట్లో ఉంటున్న విషయం తెలిసిందే. పద్మ అత్తింటి ముందు ఈనెల 5 నుంచి మౌనపోరాటం చేస్తుండగా 9న విషయం వెలుగులోకి వచ్చింది. జిల్లా న్యాయమూర్తి గంధం సునీత సైతం స్పందించడంతో ఈనెల 10న బాధితురాలి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో భర్త, అత్తమామలపై కేసు నమోదైంది. భర్త, అత్తమామలకు కౌన్సెలింగ్ నిర్వహించి ఆమెను వారికి అప్పగించారు. ఇంత జరిగినా అత్తింటి వారిలో మార్పు రాలేదు. మళ్లీ పద్మను ఇంటిబయటే వదిలేసి, వారంతా పొలంలోని ఇంటికి వెళ్లిపోయారు. దీంతో ఇంటి బయట మౌనపోరాటం చేసింది. మూడు రోజులుగా వర్షంతో ఆరుబయట తీవ్ర ఇబ్బందులు పడుతున్న పద్మను చూసి చలించిన స్థానికులు, సర్పంచ్ బత్తుల విజయశేఖర్‌కు విషయాన్ని తెలిపారు. వారు ఆమె అత్తింటి తలుపులు తెరిచి తల్లీబిడ్డలను లోనికి పంపారు. న్యాయం కోసం పద్మ వేడుకుంటోంది.

పశ్చిమగోదావరి । ఆదివారం । ఆగస్టు । 20 । 2017 సాక్షి

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

యువ కళాకారులకు ఉపకార వేతనాలు

- కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పథకం
- నెలకు రూ.5 వేల నగదు ప్రోత్సాహం
- ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌కు ఆహ్వానం



నిడమర్రు : దేశీయ సాంస్కృతిక కళారంగాల్లో ప్రావీణ్యం సంపాదించేందుకు ఆ రంగాల కోర్సుల్లో రాణిస్తున్న యువ కళాకారులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'వివిధ సాంస్కృతిక క్షేత్రాల్లోని యువ కళాకారులకు ఉపకార వేతనాలు' అనే పథకం అందుబాటులో ఉంది. భారతదేశంలో భారతీయ సంప్రదాయ సంగీతం, సంప్రదాయ నృత్యం, నాటకం, మూకాభినయం, దృశ్య కళ, జానపద కళ, సంప్రదాయ, దేశవాళీ కళ, లైట్ క్లాసికల్ సంగీత రంగంలో యువ కళాకారులకు ఉన్నత శిక్షణ కోసం ఈ ఉపకార వేతనాలు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా అందిస్తోంది. 2017–18 సంవత్సరానికి సంబంధించి అర్హులైన కళాకారుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం.

నెలకు రూ.5 వేలు ప్రోత్సాహం

స్కీమ్ ఫర్ స్కాలర్‌షిప్ టు యంగ్ ఆర్టిస్ట్స్ ఇన్ డిఫరెంట్ కల్చర్ ఫీల్డ్స్' పథకానికి ఎంపికైన విద్యార్థికి తను ఉండటానికి అయ్యే ఖర్చులకు, ప్రయాణాలకు, పుస్తకాలకు, కళా వస్తువులు లేదా ఇతర పరికరాలకు, ట్యూషన్/శిక్షణ కోసం నెలకు రూ.5 వేలు చొప్పున ఉపకార వేతనం అందిస్తారు.

ఉపకార వేతన వ్యవధి రెండేళ్లు. ఈ పథకంలో ఎంపికైన నాటి నుంచి రెండేళ్ల పాటు నగదు ప్రోత్సాహం చెల్లిస్తారు. ప్రతిసారి శిక్షణ స్వభావాన్ని విద్యార్థి పూర్వ శిక్షణ, నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని నిర్ణయిస్తారు. సాధారణంగా అది ఒక గురువు/మాస్టర్ కింద లేదా గుర్తింపు పొందిన సంస్థలో శిక్షణ పొందుతూ ఉండాలి.

ఉపకార వేతనాలు ప్రదానం చేసే కళా రంగాలు

- **భారతీయ సంప్రదాయ సంగీతం :** సంప్రదాయ హిందూస్థానీ సంగీతం (గాత్రం, వాయిద్యం), సంప్రదాయ కర్ణాటక సంగీతం (గాత్రం, వాయిద్యం మొదలైనవి)
- **భారతీయ సంప్రదాయ నృత్యం/నృత్య సంగీతం :** భరతనాట్యం, కథక్, కూచిపూడి, కథాకళి, మోహినీ ఆట్టం, ఒడిస్సీ నృత్యం/సంగీతం, మణిపురి నృత్యం/ సంగీతం తంగ్టా, గౌడియా నృత్యం, ఛౌనృత్యం/ సంగీత శాస్త్రీయ నృత్యం
- **నాటకం :** నాటక కళలో ఏదైనా ప్రత్యేక విషయంలో, నటన, దర్శకత్వంలాంటి వాటికి ఇస్తారు. కానీ నాటక రచన, పరిశోధనలను మినహాయించారు.
- మూకాభినయం
- **దృశ్య కళ :** లేఖా చిత్రాలు, శిల్పకళ, చిత్రలేఖనం, సృజనాత్మక ఛాయా చిత్రకళ, మృణ్మయ కళ అండ్ పింగాణీ, మొదలైనవి
- **లైట్ క్లాసికల్ మ్యూజిక్ :** తుమ్రి, దద్రా, తప్పా, కవాలీ, గజల్, లైట్ క్లాసికల్ సంగీత ఆధారిత కర్ణాటక శైలి మొదలైనవి

ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ఇలా ..

అర్హులైన కళాకారులు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ అధికారిక వెబ్ సైట్‌లో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. గడువు తేదీ అంటూ లేదు. వచ్చే ఏడాది మార్చి 31 వరకూ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. indiaculture.gov.inలో లాగిన్ అవ్వాలి. కనిపించే స్క్రీన్ ఎడమ భాగంలో 'ఎంటీసీ స్కీమ్ అప్లికేషన్ 'వద్ద క్లిక్ చెయ్యాలి. అప్పుడు కల్చర్ టీమ్ మానటరింగ్ సిస్టమ్ (సీఎస్ఎంఎస్) అనే విండో ఓపెన్ అవుతుంది.

అక్కడ న్యూ యూజర్ కాలం క్లిక్ చేయాలి. వెంటనే వ్యక్తి గత రిజిస్ట్రేషన్ ఫారం ఓపెన్ అవుతుంది. అక్కడ పర్సనల్ డిటేల్స్, కాంటాక్ట్ డిటేల్స్, బ్యాంకు డిటేల్స్ నమోదు చెయ్యాలి.

ఫొటో, ధ్రువీకరణ పత్రాలు రిజిస్ట్రేషన్‌తో పాటు అప్‌లోడ్ చేయాలి.

అభ్యర్థి అర్హతలు :

- అభ్యర్థి భారత సంతతికి చెందిన వారై ఉండాలి
- అభ్యర్థి వయోపరిమితి 18 నుండి 25 సంవత్సరాల లోపు (2017 ఏప్రిల్ 1 నాటికి) ఉండాలి.
- అభ్యర్థికి తీసుకుంటున్న శిక్షణకు సంబంధించిన విద్యార్హత కలిగి ఉండాలి
- ప్రాథమిక దశలో శిక్షణ తీసుకునే వారు ఈ ఉపకార వేతనాలకు అనర్హులు
- అభ్యర్థి ఐదేళ్ల పాటు గుర్తింపు పొందిన శిక్షణ సంస్థలో ఆయా కళలను అభ్యసించి ఉండాలి. ఆ కళకు సంబంధించిన పరిజ్ఞానం కలిగి ఉండాలి

వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సినవి :

- విద్యార్హతకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు లేని పక్షంలో సెల్ఫ్ అటస్టేషన్ కాపీ ఆఫ్ ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్స్ (డిగ్రీ, డిప్లమో తదితర కోర్సులు)
- పుట్టిన తేది ధ్రువీకరణ కోసం ఎస్ఎస్‌సీ తత్సమాన ఉత్తీర్ణత పత్రం
- అభ్యర్థి ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో
- చిత్రలేఖనం వంటి కోర్సుల కోసం దరఖాస్తు చేసుకునేవారు విజువల్ ఆర్ట్స్‌లో బీఎఫ్ఏ/తత్సమాన కోర్సులు చేసి ఉండాలి. ఈ సర్టిఫికెట్‌తో పాటు సెల్ఫ్ అటెస్టేషన్ కాపీలే జత పరచాలి.

మరిన్ని వివరాలకు ఇండియా కల్చర్ వెబ్ సైట్‌ను సందర్శించండి.

ఏలూరు వాతావరణం

గరిష్టం : 29.8 | కనిష్టం : 24.6

నేడు : చిరు జల్లులు పడే అవకాశం. గాలులు వీయవచ్చు. ఉదయం ఓ మోస్తరు వేడి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 24 డి.సె.

రేపు : పిల్ల గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం. ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం. పగలు చల్లగా ఉంటుంది.
గరిష్టం 32 డి.సె. కనిష్టం 25 డి.సె.

మంగళవారం : రోజంతా ఉక్కపోతతో కూడిన వాతావరణం. ఆకాశం పాక్షికంగా మేఘావృతం. పగలు, రాత్రి వేడిగా ఉంటుంది.
గరిష్టం 32 డి.సె. కనిష్టం 26 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

తాడేపల్లిగూడెం రైల్వే సమాచారం

విజయవాడ వైపు

12739	విశాఖపట్నం– సికింద్రాబాద్	00:13	12863	హౌరా – యశ్వంత్‌పూర్	14:28
12703	హౌరా – సికింద్రాబాద్	01:09	57226	విశాఖపట్నం– విజయవాడ	14:41
11020	భువనేశ్వర్–ముంబై(సీఎస్‌టీ)	02:33	13351	ధన్‌బాద్ టాటానగర్– అలెప్పీ	15:28
67262	రాజమండ్రి – విజయవాడ	04:43	12717	విశాఖపట్నం– విజయవాడ	16:19
57272	రాయగడ – విజయవాడ	05: 00	18047	హౌరా –వాస్కోడిగామా	16:27
57232	కాకినాడపోర్ట్ – విజయవాడ	07:11	18463	భువనేశ్వర్– బెంగళూరు సిటీ	16:56
17206	కాకినాడ – సాయినగర్	07:58	17488	విశాఖపట్నం– తిరుపతి	18:05
12841	హౌరా – చెన్నై సెంట్రల్	08:16	12839	హౌరా – చెన్నై సెంట్రల్	18:16
18645	హౌరా–హైదరాబాద్	08:27	12842	చెన్నై సెంట్రల్ –హౌరా	18:40
12805	విశాఖ – సికింద్రాబాద్	09:56	67299	రాజమండ్రి– విజయవాడ	18:23
57258	కాకినాడ – తిరుపతి	10:23	12861	విశాఖపట్నం– నిజాముద్దీన్	19:00
17221	కాకినాడ –లోకమాన్య	10:28	12727	విశాఖపట్నం– హైదరాబాద్	21:28
17240	విశాఖపట్నం– గుంటూరు	11:29	12737	కాకినాడ – సికింద్రాబాద్	22:24
12803	విశాఖపట్నం–నిజాముద్దీన్	11:53	12830	భువనేశ్వర్ – చెన్నై	22:06
22807	సంత్రాగచ్చి – చెన్నై	11:57	18509	విశాఖపట్నం– నాందేడ్	23:20

విశాఖపట్నం వైపు

12728	హైదరాబాద్–విశాఖపట్నం	00:40	12864	యశ్వంత్‌పూర్–హౌరా	10:58
12740	సికింద్రాబాద్–విశాఖపట్నం	03:13	17238	గుంటూరు– విశాఖపట్నం	11:13
18048	వాస్కోడిగామా– హౌరా	04:17	12804	నిజాముద్దీన్–విశాఖపట్నం	12:38
12738	సికింద్రాబాద్– కాకినాడ పోర్టు	04:38	12806	సికింద్రాబాద్–విశాఖపట్నం	14:58
17487	తిరుపతి – విశాఖపట్నం	04:58	57257	తిరుపతి– కాకినాడ పోర్టు	15:03
18510	నాందేడ్ – విశాఖపట్నం	05:13	11019	ముంబై– భువనేశ్వర్	15:38
12829	చెన్నై– భువనేశ్వర్	05:33	22808	సంత్రాగచ్చి–చెన్నై 15:48	
67300	విజయవాడ– రాజమండ్రి	06:58	12842	చెన్నై–హౌరా	16.38
12718	విజయవాడ – విశాఖపట్నం	07:22	17205	సాయినగర్‌షిర్డీ–కాకినాడ టౌన్	16: 58
12840	చెన్నై – హౌరా	07:58	18646	హైదరాబాద్ – హౌరా	18:14
18464	బెంగళూరు– భువనేశ్వర్	08:13	57231	విజయవాడ– కాకినాడ పోర్టు	19:23
12864	నిజాముద్దీన్ – విశాఖపట్నం	08:23	67261	విజయవాడ–రాజమండ్రి	20:43
13352	అలెప్పీ–టాటానగర్	08:48	12704	సికింద్రాబాద్–హౌరా	22:59
17222	లోకమాన్యతిలక్–కాకినాడ	10:24	57271	విజయవాడ–రాయగడ	23:19
57225	విజయవాడ–విశాఖపట్నం	10:52			

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్


బులియన్ నరసాపురం

24 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.29,670

22 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.27,740

వెండి కిలో ధర రూ.39,530

కొబ్బరి ధరలు పాలకొల్లు



పాత కాయ
(వెయ్యింటికి) రూ. 9,800

కొత్త కాయ
(వెయ్యింటికి) రూ. 9,000

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జేఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంట్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849



నిధులు మంజూరైనా రోడ్డు నిర్మించరే!

- ఛిద్రమైన వడలి–రామన్నపాలెం రహదారి
- నిధులు మంజూరై రెండేళ్లయినా చేపట్టని పనులు

పెనుగొండ :

రామన్నపాలెం–వడలి రహదారి ఛిద్రమవటంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి ఈ ఏడాది మార్చిలో శంకుస్థాపన చేసినా నేటి వరకూ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలు రెండేళ్ల క్రితం మంజూరయ్యాయి. అయినా పనులు ముందుకు సాగడం లేదు. రోడ్డు పూర్తిగా పాడైపోవడంతో ఆయా ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రామన్నపాలెంలోని యర్రంశెట్టివారిపాలెం నుంచి వడలి పంచాయతీ వరకూ ఉన్న పుంతను గ్రావెల్ రోడ్డుగా పదేళ్ల కిత్రం నిర్మించారు. దీంతో ఆ ప్రాంత రైతులకు రహదారి ఎంతో ఉపయోగకరంగా మారింది. రైతులతోపాటు తామరాడ, దేవ, ఇలపర్రు పరిసర ప్రాంతాలకు చెందినవారు వడలి వెళ్లాలన్నా ఇదే రోడ్డును వినియోగిస్తారు. దీంతో రోజూ వందలమంది ఈరోడ్డుపై పయనిస్తుంటారు. గ్రావెల్ రోడ్డు వేసిన తరువాత ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. వర్షంపడితే చిత్తడిగామారి వారం రోజుల పాటు ప్రయాణానికి వీలు లేకుండా పోతోంది. దీంతో రోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణ నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన సైతం చేశారు. వేసవిలో పనులు ప్రారంభిస్తారని భావించారు. వేసవి వెళ్లి వర్షాకాలం మొదలైనా రహదారి నిర్మాణం ప్రారంభం కాలేదు. దీంతో కురుస్తున్న కొద్దిపాటి వర్షాలకు రోడ్డు ప్రయాణానికి అనువుగా లేకుండా పోతోందని వడలి, రామన్నపాలెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై గోతులు ఏర్పడి బురద మయం అవుతోంది. దీంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. వడలిలో అయితే రోడ్డుపై నీరు నిలిచిపోయి ప్రయాణికులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. రామన్నపాలెంలో ఇటీవల జరిగిన జన్మభూమిలో సైతం రహదారి సమస్యను మంత్రి పితాని సత్యనారాయణ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. పొలాలకు రాకపోకలకు చుట్టు తిరిగి వెళ్లవలసిన వస్తోందని రైతులు వాపోతున్నారు. అధికారులకు విజ్ఞప్తిచేసినా పట్టించుకోవడంలేదని వారు తెలిపా రు. ఇప్పటికైనా స్పందించి రోడ్డు నిర్మించాలని పరిసర గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


శిథిలావస్థకు చేరిన రామన్నపాలెం–వడలి రహదారి


పునర్నిర్మాణ శంకుస్థాపన శిలాఫలకం

ఉపాధి సోపానం ఇంటర్వ్యూల షెడ్యూల్

పెనుమంట్ర : పెనుమంట్ర మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలకు షెడ్యూల్ ప్రకారం దరఖాస్తుదారులు హాజరు కావాలని ఎంపీడీఓ బి.రామ్‌ప్రసాద్ కోరారు. షెడ్యూల్ ప్రకారం ఈనెల 21న బ్యాంక్ ఆఫ్ బరోడా మల్లిపూడి బ్రాంచి, 22 ఉదయం ఆంధ్రాబ్యాంకు పెనుమంట్ర బ్రాంచి, మధ్యాహ్నం నుంచి యూనియన్ బ్యాంకు మార్టేరు బ్రాంచి పరిధిలోని దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.

రేపు ఆహార సలహా సంఘ సమావేశం

పెనుగొండ : మండల ఆహార సలహా సంఘం సమావేశం సోమవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్టు తహసీల్దారు బొడ్డు శ్రీనివాసరావు తెలిపారు. ఆర్డీవో బి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశంలో సంఘం సభ్యులందరూ హాజరు కావాలని కోరారు.

ఇదే.. కొయ్యేటి ‘పాడు’ రోడ్డు

పెనుమంట్ర : పలు గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరమైన రహదారి నిర్మాణంపై అధికారులు తీవ్ర అలక్ష్యం చూపుతున్నారు. దీంతో ఆయా గ్రామాల వాసులు సరైన రవాణా సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారు. మార్టేరు–పెనుమంట్ర ప్రధాన రహదారి నుంచి రాపాక పంటకాలువ గట్టుగా ఉన్న ఆలమూరు–కొయ్యేటిపాడు జిల్లా పరిషత్ రహదారి దశాబ్దాల నుంచి నిర్లక్ష్యానికి గురైంది. గతంలో కొంతమేర ఓఎన్‌జీసీ అధికారులు రోడ్డును కొంత మేర అభివృద్ధిచేసినా నేడు అదికూడా బాగా పాడైపోయింది. రోడ్డు గోతుల మయం దీంతో కొద్దిపాటి వానకే ఈరహదారిపై చెరువులు దర్శనమిస్తున్నాయి. ఈ రోడ్డును అభివృద్ధి చేస్తే ఆలమూరు, కొయ్యేటిపాడు గ్రామాలతోపాటు మండలంలోని ఇతర గ్రామాల వాసులకుకూడా ఎంతో ఉపయోగంగా ఉంటుంది. అయితే ఈరహదారి నిర్మాణానికి రూ.95లక్షలు మంజూరైనట్టు ఏడాదిక్రితం స్థానిక ఎమ్మెల్యే జన్మభూమి గ్రామ సభలో ప్రకటించారు. ఈనాటి వరకు పనులు చేపట్టలేదు. దీంతో రహదారి నానాటికీ మరింత శిథిలమైపోతోంది. ఇప్పటికైనా ఈరహదారిని బాగుచేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ చూపాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


శిథిలమైన కొయ్యేటిపాడు రోడ్డు

అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి

ఆచంట : అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని న్యాయవాది బండి సుందరరామ్మూర్తి అన్నారు. శనివారం కొడమంచిలి సంతమార్కెట్ సెంటరులోని అంబేడ్కర్ విగ్రహానికి ఏర్పాటు చేసిన మండపాన్ని ఆయన ప్రారంభించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండపం ఏర్పాటు చేసిన పెదపేటకు చెందిన ఉద్యోగులను ఆయన అభినందించారు. సర్పంచ్ చిలుకూరి వీర వెంకట సత్యనారాయణ, ఎంపీటీసీ సుంకర సీతారామ్, పెదపేట ఉద్యోగుల సంఘం నాయకులు సల్లపూడి శ్రీనివాసు, కుసుమె ధర్మాంగదరావు, కోట సూర్యప్రకాశరావు, విప్పర్తి సురేష్, కోట బాబూరావు, సంఘ పెద్దలు వి.చిట్టిబాబు, సాకా సురేష్ పాల్గొన్నారు.

నేడు కేన్సర్ వైద్య శిబిరం

పెనుగొండ : వాసంశెట్టి వీరన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విజయవాడ నాగార్జున కేన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో పెనుగొండలో ఆదివారం ఉచిత కేన్సర్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ట్రస్టు అధ్యక్షుడు వాసంశెట్టి చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. రెడ్డి కల్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం 2 గంటల వరకూ శిబిరం నిర్వహిస్తారన్నారు. శిబిరాన్ని ప్రముఖ వైద్యులు కలిదిండి రామచంద్రరాజు, బీవీఎస్ సూర్యనారాయణరాజు ప్రారంభిస్తారని తెలిపారు. కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్ కోట, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ బి.శారదాంబ, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ వైఎస్ఎన్ ప్రసాద్ పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. పరిసర ప్రాంతాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యతోనే అభివృద్ధి

పెనుగొండ : విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ విద్యనభ్యసించాల్సిన ఆవశ్యకత ఉందని వడలి సర్పంచ్ పీతల మంజుల అన్నారు. వడలిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు శనివారం యూనిఫాం పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరికీ విద్యనందించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం పాఠశాలల్లో సంక్షేమ పథకాలు అమలుచేస్తోందన్నారు. అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ పెనుగొండ భాస్కరరావు, ఎస్ఎంసీ చైర్మన్ మడ్డు వెంకటనాగశ్రీ, ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటేశ్వరరావు, వేంద్ర శ్రీహరి, మిడతాని రామలింగేశ్వరరావు, ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ భవన నిర్మాణం పూర్తిచేయాలి

పెనుమంట్ర : మండల కేంద్రమైన పెనుమంట్రలో అసంపూర్తిగా వదిలేసిన ఐసీడీఎస్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని సీపీఎం మండల నాయకుడు కె. సుబ్బరాజు డిమాండ్ చేశారు. శనివారం ఆయన పెనుమంట్రలో విలేకర్లతో మాట్లాడుతూ కొన్ని పనులకు ప్రభుత్వం నిధులు వృధా చేయటం అలవాటుగా మారిందన్నారు. ప్రస్తుతం ఇరుకైన అద్దె భవనంలో నిర్వహిస్తున్న ఐసీడీఎస్ కార్యాలయం సరిపోక సిబ్బంది యాతన పడుతున్నారని తెలిపారు. రూ.53 లక్షలు ఖర్చు చేసి అసంపూర్తిగా పనులు చేసి భవనాన్ని వదిలేయటం దారుణమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఐసీడీఎస్ కార్యాలయ భవన నిర్మాణం పూర్తి చేయాలని ఆయన కోరారు.

మంత్రి ‘ఆది’పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఆచంట : దళితులను కించపరుస్తూ మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాలమహానాడు జిల్లా సమన్వయకర్త నన్నేటి పుష్పరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొడమంచిలో జరిగిన మాలమహానాడు ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి హోదాలో ఉండి దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం నేరమని, తక్షణమే అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. నంద్యాల ఉప ఎన్నికలలో దళితులు టీడీపీకి గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. మాలమహానాడు మండల అధ్యక్షుడు రావి నాగరాజు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సరెళ్ల శ్రీనివాసు, సీహెచ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

Education

■**Inter/Degree one sitting** Direct 10th B.E.,B.Tech., M.C.A., M.B.A.,B.Ed., M.Ed., B.A., B.Com.,Diploma & P.G. Cont : 81848 04474, 95738 86603. [P-72]

■**మెరైన్ కన్సల్టెన్సీ:** షిప్‌లో(మర్చంట్‌నేవీ)జాబ్ చేయటం కోసం గైడెన్స్ ఇవ్వబడును.Q:మెకానికల్,ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్. ఇంటర్ M.P.C లో 60% మార్క్స్, I.T.I ఫిట్టర్ , 10th సంప్ర။81799 91541 [P-856017]

■ **ONE SITTING/YEAR** WISE 10th, Inter, డిగ్రీ/PG, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc., MBA, Diploma, B.Tech Sv. Rjy. 78424 24824, 8499994456. [R-25]

■ **మీరు 10th/ఇంటర్ పాస్ అయ్యారా! 100% జాబ్** గ్యారంటీ Diploma 6 Month's, PG Diploma 1 Year, BHM 3 Year's Batch ప్రారంభం. అతి తక్కువ ఫీజుతో MJS, NAD, VSP. Ph : 96761 00089, 96762 00089 [V- 596961]

■**A.U. ద్వారా B.A.,/B.Com.,/B.Sc.,(All)** వన్ సిట్టింగ్ **(Disc.)**. ఏ విద్యార్హత లేకుండా B.A/ B.Com / B.Sc ఎంట్రన్స్. 100% పాస్ గ్యారంటీ కోచింగ్ అండ్ గైడెన్స్. M.A./M.Com/M.Sc **(All)** & **MBA** డైరెక్ట్ 10th & ఇంటర్ వన్‌సిట్టింగ్. గత 27సం॥లుగా 100% ఫలితాలు. మోడ్రన్, తాడేపల్లిగూడెం. : 98482 28758, 83097 36046. [P-26]

Real Estate

■పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం దగ్గరలో కె.యన్.రోడ్ పక్కన 2600 చ॥గ స్థలం అమ్మకమునకు కలదు సంప్రదించండి: 99085 27427, 79895 46672. [P- 856154]

PLOT FOR SALE

■APరాజధానిలో,SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో CRDA అప్రూవల్ 114 ఎకరాల గేటెడ్ కమ్యూనిటి శ్రీ సిటి లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌పై 09490450177 [G-316]

■ **విజయవాడకి 15 కి.మీ.లో** జి.కొండూరు + మైలవరంలో నూతన ప్లాట్లు గజం 3,500/- ప్లాట్ బుక్ చేసుకున్న వారికి రిజి. ఫ్రీ. వాయిదాల పద్ధతిలో కూడా ప్లాట్లు కలవు. ✆ 9676890776 [B-599190]

■**విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 92464 60822 [B-359]

R/E WATNED

■**WANTED 10 to 100 Acres of Lands** Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]

FLAT FOR SALE

■ కాకినాడ :రేచర్లపేట 72 sq yards ఫ్లాట్ అమ్మకానికి గలదు. స్పాట్ రిజిస్ట్రేషన్.సంప్ర: 9713211358,2385742 [C-617225]

HOUSE FOR SALE

■ **26 లక్షల నుండి 45 లక్షల వరకు గల 2** బెడ్ రూమ్స్ ఇండిపెండెంట్ బిల్డింగ్స్ ఏలూరులో అమ్మకానికి కలవు. సంప్ర: 9347532044, 9908610539. [HA-2342]

■ ఏలూరు ఆర్.ఆర్.పేట డా॥ ప్రభావతి హాస్పిటల్ రోడ్‌లో 119 గజాల కమర్షియల్ బిల్డింగ్ (నాగ క్యారమ్స్ షాప్) అమ్మకానికి గలదు.సంప్ర:9441644636, 8125556106 [C-884989]

Services

■**గిటార్,కీబోర్డ్ పాడ్స్** వయెలిన్, డాన్స్ (క్లాసికల్ & వెస్టన్) స్పోకెన్ ఇంగ్లీష్ & హిందీ నేర్పించబడును భీమవరం , నిడదవోలు సంప్రదించండి: 88862 78811. [P-601796]

GOLD FINANCE

■బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జ్ స్ సంప్రదించండి : 87906 24566. [P-856312]

BUSINESS OFFER

■**రూ.75000/- లకే పేపర్ ప్లేట్స్ మిషన్లు కలవు.** రా మెటిరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిష్టర్డ్ కంపెనీ. సంప్ర॥ 97014 10924. [R-212]

■**Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■**https://www.sundaykart.com/Franchise** start Franchisee in your area with zero fee & minimum investment. Ph: 8885690333, 8885769333 [G-609583]

■**Learn & Earn in Commodity,** Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

వధువు కావలెను

■డైవర్స్ 2వ పెళ్ళి 39 సం॥, కుల ప్రసక్తి లేదు. ఎత్తు 5.9 ప్రవేటు జాబ్. 30,000 జీతం. స్థిరాస్థి 50 లక్షలు. పిల్లలు లేని ఒంటరి వరునకు సాంప్రదాయ వధువు కావలెను. 73829 81044. [R-840478]

యాత్రలు

■ 2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారదం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీ లంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779 [P-872906]

HEALTH

■**H.I.V. వ్యాధిగ్రస్తులకు** CD4 కౌంట్ పెరుగుదలకు, ఆయుర్వేద చికిత్స మరియు అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు చూడబడును. అపాయింట్‌మెంట్ కొరకు రామకృష్ణ, రావులపాలెం. సెల్ :98662 54584 [R-840118]

Wanted

■**ఏలూరు నందు గల** బధిరిల పాఠశాల హాస్టల్ నందు పనిచేయుటకు లేడి టీచర్స్ కావలెను. సంప్రదించండి: 99486 00642. [P- 856315]

■**Wanted 4th E.M Teacher** Computer Faculty and office clerk SRI LAXMI VIDYA NIKETAN,ELURU. cell:94411 50282. [P- 856302]

■**Wanted NUR , LKG , UKG Teachers, Accountant, P.E.T, Receptionist, Asst. Teachers Urgently.Qualification:Degree with English medium cont:Tanuku,94921 07599.** [P- 601797]

■ MLM & **ఆల్‌నెట్‌వర్క్ లీడర్స్** కి శుభవార్త! A.P,తెలంగాణాలలో మనతోనే ప్రారంభం కాబోవుచున్న కంపెనీలో ఫిక్స్‌డ్ శాలరీతో అద్భుత అవకాశం సంప్ర॥ 88970 37213. [P- 872521]

■**నాయుడు డ్రస్సెస్** రెడిమేడ్ షాపులో పనిచేయుటకు సేల్స్‌మెన్స్, సేల్స్ గరల్స్,హెల్పర్స్ కావలెను. కొత్తవారు కూడా సంప్రదించండి. నాయుడు డ్రస్సెస్ తాడేపల్లిగూడెం సెల్:94414 48040. [P- 872963]

■**తాడేపల్లిగూడెంలో** ప్రముఖ ఎలక్ట్రికల్ కంపెనీలో సూపర్‌వైజర్స్ గాపనిచేయుటకు 10th మరియు ఇంటర్ చదివిన యువకులు కావలెను. సంప్ర॥9493396646,8639621663. [P- 869046]

■**పశ్చిమ గోదావరి జిల్లా గవర్నమెంట్** హాస్పటల్స్ లో సెక్యూరిటీ ట్రైనింగ్ & అవసరాల నిమిత్తం Ex సర్వీస్‌మెన్ కావలెను. సంప్రదించండి: 98859 03006,94930 86941. [P- 872932]

■ ఏలూరు : ప్రముఖ మంగళి షాపు (సెలూన్) నందు పనిచేయుటకు మరియు ట్రైనింగ్ ఇవ్వబడును. బోజనం+వసతి సౌకర్యం కల్పించబడును.ఇంటర్వ్యూ: మంగళవారం.సంప్ర: 9963856062 [C-617243]

■ **రామకృష్ణ ఓల్డేజ్ హోం, విజయవాడలో వృద్ధులు,** మంచాన వున్నవారికి సేవ చేయుటకు సేవాభావం గల ఆడ/మగ వారు కావలెను. మంచి జీతం + భోజనం. ✆ 95420 47788, 96032 03355 [B-560]

■**(F) Customer Care Executives, age below** 40 Years. Minimum Inter or Degree for an Internationally reputed organization. Salary best in the Industry. 99899 97766, 93939 97766 [V- 596962]

■**ట్యాక్స్ పనులను** (Business Accounts, GST, TDS, ESI, PF) రాజమండ్రిలో జరుగు 4 ఆదివారాల క్లాసులలో నేర్చుకోండి. ఫోన్ : 92929 59527 [V- 1023]

■ **అర్జెంట్: ఆంధ్రాకర్రీస్, బిర్యాని మాష్టార్,** కిచెన్ స్టాఫ్ ప్రముఖ రెస్టారెంట్‌కు కావలెను. మంచి జీతం, భోజనం, రూమ్ కలదు. 7989237433/8867653159 [HA-984]

■పాలకొల్లు ప్రముఖ స్వీట్స్ & బేకరిలో పనిచేయుటకు సేల్స్ బాయ్స్/గర్ల్స్ మరియు స్వీపర్స్ కావలెను. జీతం: 7000/6000/5000. Cont: 9849429691, 9059629691 [C-617231]

■ **నెలకి 20 వేల జీతంతో బిజినెస్** ఎగ్జిక్యూటివ్స్‌గా జిల్లాల వారీగా చేయగోరు వారు వివరములకు సంప్ర॥ ఫోన్:7396713998 [HA-693929]

■1st Step Show Room **భీమవరం** నందు పని చేయుటకు సేల్స్‌బాయ్స్, సేల్స్‌గాల్స్ కావలెను. P.P.రోడ్డు, భీమవరం. సంప్ర॥ 80085 94094 [G-114]

■**పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో** ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■**రామకృష్ణ ఓల్డేజ్ హోం హైదరాబాద్‌కు సూపర్** వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC/BCలు కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు. వయస్సు 30-50 సం॥ చదువు 10th- డిగ్రీ. నాగోల్. Ph: 9505124000, 9505125000 [H-693952]

■**Wanted Marketing Executive** to work in reputed Industrial Spares shop. No experience needed. should be willing to travel East & West Godavari Dists. Contact with photo. Sree Rama mill stores, opp : Hotel Challa Residency, T. Nagar, RJY [R-860108]

■**జంగారెడ్డిగూడెంలో** శ్రీరామచంద్ర విద్యాసంస్థల నందు పనిచేయుటకు అనుభజ్ఞులైన English, Maths, Social Studies సబ్జెక్టులను బోధించుటకు హైస్కూలు టీచర్స్ కావలెను మరియు PET, Male వార్డెన్‌లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కలెక్షన్ క్లర్క్‌లు కావలెను. ఇంటర్వ్యూ తేది: 22-08-17 నుండి 31-08-17 వరకు సమయం:9.00 గం॥నుండి. 97035 19056, 94942 67628. [P- 872836]

■**ప్రముఖ లైఫ్ ఇన్సురెన్స్** కంపెనీ ఏలూరు , తణుకు బ్రాంచ్‌ల నందు ఆఫీస్ వర్క్ చేయుటకు టెలికాలర్స్ స్త్రీ,సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ స్త్రీ కావలెను.పూర్తిగా ఆఫీస్ వర్క్ మాత్రమే.ఆకర్షణీయమైన జీతం + కమీషన్ + బోనస్ ఇవ్వబడును మరియు అనుకూలమైన ఆఫీస్ సమయం.అర్హత:10th,ఇంటర్,డిగ్రీ ఆపైన ఏలురూ ,తణుకు చుట్టుప్రక్కల వార్కి ప్రాధాన్యత సంప్రదించండి: 95029 49599. [P- 2632]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సింది గా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



పాడి-పంట

దొండ పాదులపై తెగుళ్ల ఉధృతి



అన్నవరప్పాడులో తెగుళ్లు సోకి పాడైపోతున్న దొండపాదులు, (అంతరచిత్రం) పి.చంద్ర శేఖర్, వ్యవసాయాధికారి, పెరవలి

అన్నవరప్పాడు (పెరవలి) :

జిల్లాలో దొండసాగు ఏజెన్సీ, మెట్ట మండలాలు, డెల్టా ప్రాంతం, గోదావరితీర లంక భూముల్లోనూ సుమారు 950 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఈ పంటకు వేడి వాతావరణం అనుకూలం. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పంటలపై తెగుళ్లు ఆశించి ఉన్నాయి. పెంకు పురుగులు, వెర్రి తెగులు, ఆకు మచ్చ, వైరస్ తెగుళ్లు ఎక్కువగా వ్యాపించి ఉండటంతో పాదులు పాడైపోతున్నాయి. వీటి నివారణ చర్యల గురించి పెరవలి వ్యవసాయాధికారి పి.చంద్రశేఖర్ వివరించారు.

పెంకు పురుగులు

పిల్ల పురుగులు పెరుగుదల దశలో ఆకులు, పూలను కొరికి తింటాయి. వీటి ప్రభావం అధికంగా ఉంటే పంటకు తీవ్ర నష్టం కలుగజేస్తాయి. దీని నివారణకు కార్బరిల్ 50 శాతం పొడిని 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

బూజు తెగులు

చల్లటి వాతావరణంలో ఈ తెగులు ప్రభావం అధికంగా ఉంటుంది. మొదట్లో లేత ఆకుపచ్చ, ముదురు ఆకుపచ్చ కలిసి మొజాయిక్ తెగులు



తెగులు సోకడంతో ఎదుగుదల నిలిచిపోయిన దొండకాయ

లాగ కనిపిస్తుంది. ఆకుల పైభాగాన ఊదా రంగు మచ్చలతో బూజు వంటి పదార్థం ఏర్పడుతుంది. ఆకులు పండుబారి ఎండిపోతాయి. దీని నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా మెటలాక్సిల్ ఎమ్‌జెడ్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు

ఆకుల ఈనెల మధ్య మందంగా చారలు ఏర్పడి పెలుసుగా మారి ఆకులు గిడసబారిపోతాయి. దీని ప్రభావం వల్ల పూత, పిందె ఆగిపోతుంది. ఈ తెగులు అధికంగా సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. ఈ తెగులును వ్యాప్తి చేసే పేనుబంక పురుగులను నివారించడానికి డైమిథోయేట్ లేదా మిథైల్ డెమటాన్ 2 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఆకట్టుకున్న బైక్ విన్యాసాలు



ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఏలూరులో శనివారం ప్రొఫెషనల్ స్టంట్ రైడర్స్ ఆధ్వర్యంలో బైక్ విన్యాసాలు నిర్వహించి నగర ప్రజలను అబ్బురపరిచారు. కేటీఎం డ్యూక్ బైక్‌లతో చేసిన ఈ ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. స్థానిక క్రాంతి కల్యాణ వేదిక వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బజాజ్ ఆటో లిమిటెడ్ ప్రొబైకింగ్ ప్రెసిడెంట్ అమిత్ నంది మాట్లాడుతూ రేసింగ్ బైక్‌లకు కేటీఎం బ్రాండ్ ప్రసిద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ఇటువంటి విన్యాసాలను రాష్ట్రంలోని గుంటూరు, కడప, ఒంగోలు, చిత్తూరు నగరాల్లో మాత్రమే నిర్వహించినట్టు చెప్పారు.

సోమారామంలో శని పూజలు



ప్రత్యేక అలంకరణలో సోమేశ్వరస్వామి



నవగ్రహాలకు పూజలు చేస్తున్న అర్చకుడు

భీమవరం (ప్రకాశం చౌక్): పంచారామక్షేత్రం భీమవరం గునుపూడిలోని ఉమాసోమేశ్వరస్వామి ఆలయంలో శనిత్రయోదశి సందర్భంగా శనివారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం స్వామిని విశేషంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆలయ ఆవరణలోని నవగ్రహాలకు శాంతి పూజలు చేయించారు. ఆలయంలో ప్రత్యేక యాగం జరిగింది. ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

21న ఉద్యోగ మేళా

ఏలూరు (మెట్రో): డీఆర్‌డీఏ, డీడీయూజీకేవై, ఈజీఎం, చలపతి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 21న ఫ్లిప్‌కార్ట్ కంపెనీలో ఉద్యోగ నియామకాలకు మేళా నిర్వహించనున్నట్టు డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శ్రీనివాసులు ప్రకటనలో తెలిపారు. కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్స్, మెటీరియల్ హాండ్లర్స్ మొత్తం 60 ఖాళీలను భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు విజయవాడ, విశాఖలో విధులు నిర్వహించాలని, నెలకు రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు జీతం ఉంటుందని తెలిపారు. కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఇంటర్, డిగ్రీ, బీటెక్ పూర్తిచేసిన వారు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు కట్టా సుబ్బారావుతోటలోని బిషప్‌హౌస్ పక్కనే ఉన్న చలపతి డిగ్రీ కళాశాల వద్దకు హాజరుకావాలని సూచించారు. వివరాలకు సెల్ 89859 06062 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పశ్చిమ డెల్టాకు 2 వేల క్యూసెక్కులు

కొవ్వూరు: జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో రెండు రోజుల నుంచి పశ్చిమ డెల్టాకు 2 వేల క్యూసెక్కుల చొప్పున సాగునీరు విడుదల చేస్తున్నారు. దీనిలో జీ అండ్ వీ కెనాల్‌కు 174, నరసాపురం కాలువకు 731, ఉండి కెనాల్‌కు 108, ఏలూరు కాలువకు 371, అత్తిలి కెనాల్‌కు 166 క్యూసెక్కుల చొప్పున సాగునీరు వదులుతున్నారు.

ఔషధ నియంత్రణ శాఖ దాడులు

ఆకివీడు: ఆకివీడులోని నాగేంద్ర ఎంటర్‌ప్రైజెస్ మందుల షాపుపై శనివారం రాత్రి ఔషధ నియంత్రణ శాఖ అధికారులు దాడులు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 2,700 ఆక్సిటాఫిన్ ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకున్నారు. వీటిని రికార్డుల్లో చూపలేదని, జాగ్రత్తగా భద్రపరచాలని ఔషధ తనిఖీల ఏడీ విజయశేఖర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వీరకుమార్ చెప్పారు. యజమాని నాగేంద్రరావును అరెస్ట్ చేసి కోర్టుకు పంపామన్నారు. వీఆర్‌ఓ రత్నరాజు పాల్గొన్నారు.

లారీ ఢీకొని దుర్మరణం



సత్యనాగప్రసాద్ మృతదేహం

పాలకోడేరు: లారీ ఢీకొని యువకుడు దుర్మరణం పాలైన ఘటన శృంగవృక్షం రోడ్డులోని పెన్నాడ రావిచెట్టు సమీపంలో చోటు చేసుకుంది. శృంగవృక్షం గ్రామానికి చెందిన మేకా సత్యనాగప్రసాద్ (30) శనివారం సాయంత్రం అత్తవారిల్లు విస్సాకోడేరు నుంచి మామ తొంటా రామారావుతో మోపెడ్‌పై స్వగ్రామం వస్తున్నాడు. పెన్నాడ రావిచెట్టు సమీపంలో ముందు వెళుతున్న లారీని తప్పించబోయి అదే లారీ కింద పడి దుర్మరణం పాలయ్యాడు. వెనుక కూర్చున్న రామారావుకు గాయాలయ్యాయి. పాలకోడేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



తెరతరాల చరి...

సినిమా అంటే ఓ క్రేజ్.. ఓ అద్భుత ప్రపంచం. సామాన్యుడి నుంచి స్థితిమంతుడి వరకు తమ జీవితాలను సినిమాల్లోని పాత్రలకు అన్వయించుకుని మురిసిపోతుంటారు. హీరో, హీరోయిన్లను అనుకరిస్తూ ముందుకుసాగుతుంటారు. ఇంకా చెప్పాలంటే ప్రజల జీవితాల్లో సినిమాలు ఓ భాగమైపోయాయి. సినిమాలు ప్రదర్శించే థియేటర్లలో కాలక్రమేణా అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ఒకప్పటి టూరింగ్ టాకీస్‌ల నుంచి నేటి మల్టీప్లెక్స్‌ల స్థాయికి చేరుకున్నాయి. అడుగడుగునా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అబ్బుర పరుస్తున్నాయి. సాంకేతికత పుణ్యమా అని భారీనష్టాల నుంచి లాభాల దిశగా థియేటర్లు పయనిస్తున్నాయి. సినిమా థియేటర్ల ప్రస్థానంపై ఈ వారం సండే స్పెషల్.

కొవ్వూరు రూరల్ : జిల్లాలో ఒకప్పుడు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లిన సినిమా థియేటర్లు దశాబ్ద కాలం నుంచి రెండేళ్ల కిందటి వరకు భారీ నష్టాలతో మూతపడ్డాయి. చాలా థియేటర్లు షాపింగ్ కాంప్లెక్స్‌లుగా, రైస్‌మిల్లులుగా రూపాంతరం చెందాయి. పాతతరంలో ఎన్ని థియేటర్లు ఉన్నా తక్కువ సంఖ్యలో సినిమాలు విడుదలవడం వల్ల ఎక్కువ రోజులు ఆడి థియేటర్ల యజమానులకు లాభాలు పండించేవి. రానురాను వారం ఆడితే చాలు అనే స్థాయికి సినిమాలు మారిపోవడంతో థియేటర్ల యజమానులకు కష్టాలు మొదలయ్యాయి.

జిల్లాలో ప్రస్తుతం 100 థియేటర్లు

ఒకప్పుడు పల్లెటూళ్లలో టూరింగ్ టాకిస్‌లు ఉండేవి. చుట్టూ తడికలు కట్టి రాత్రిపూట మాత్రమే సినిమా ప్రదర్శించేవారు. వాటిస్థానంలో సినిమా థియేటర్లు వచ్చాయి. ఇరవై ఏళ్ల కిందట సుమారుగా 200 సినిమా థియేటర్లు జిల్లాలో ఉండేవి. అయితే రానురాను వీటి నిర్వహణ తలకు మించిన భారం కావడంతో పల్లెలతో పాటు పట్టణాల్లో కూడా మూతపడ్డాయి. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సుమారు 100 థియేటర్లు ఉన్నాయి. వీటిలో సుమారుగా 75 శాతం ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టుగా మార్పులు చేస్తున్నారు. ప్రేక్షకుల సౌకర్యార్థం సెంట్రల్ ఏసీ, ఈజీ చైర్స్, డీటీఎస్-డాల్బీ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సినిమా ప్రదర్శించడంతో తిరిగి సినిమా థియేటర్లు పూర్వ వైభవాన్ని పొందుతున్నాయని చెప్పవచ్చు. జిల్లాలో కొత్తగా థియేటర్లు నిర్మాణంలో ఉన్నాయంటే లాభాలు బాగున్నాయని అర్థం చేసుకోవచ్చు.





01 : కొవ్వూరులో పాత గోపి థియేటర్
02 : ఆధునికీకరణ తర్వాత ప్రస్తుత గాయత్రి థియేటర్ (పాత గోపి థియేటర్)

రీల్ నుంచి శాటిలైట్ వైపు

సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో రీల్ నుంచి శాటిలైట్‌కు మార్పు చెంది నేడు సినిమా ప్రదర్శన జరుగుతోంది. థియేటర్ యాజమాన్యాలకు కూడా కొంత నిర్వహణ ఖర్చులు తగ్గడంతో ప్రస్తుతం లాభసాటిగానే ఉందని పలువురు యజమానులు చెబుతున్నారు. కొత్త సినిమా రిలీజ్ అయితే శాటిలైట్ ద్వారా యూఎఫ్ఓ, క్యూబ్, ఆర్గవిస్టన్ వంటి సంస్థలు నేరుగా థియేటర్లలో సినిమాను ప్రదర్శిస్తున్నారు. గతంలో ఇద్దరు ఆపరేటర్లు, ఇద్దరు హెల్పర్లు పనిచేసే స్థానంలో ఇప్పుడు ఇద్దరు పనిచేస్తే చాలు. దీంతో సిబ్బంది వేతనాల ఖర్చు తగ్గింది. శాటిలైట్ ద్వారా సినిమాలను ప్రదర్శిస్తుండడంతో ఎన్నిసార్లు వేసినా క్వాలిటీలో ఎటువంటి మార్పు రాదు. అదే రీల్ ద్వారా ప్రదర్శిస్తే రీల్ నలిగి క్వాలిటీలో తేడా వచ్చేది.

సాంకేతిక మార్పులకు రూ.కోటి ఖర్చు

ప్రేక్షకుడికి సౌకర్యంగా ఉండేలా నేటి సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించుకుని థియేటర్లను మార్పు చేయాలంటే ప్రస్తుతం రూ. కోటి వరకూ పెట్టుబడి అవసరమవుతుంది. ముఖ్యంగా సౌండ్ సిస్టమ్ (డీటీఎస్) మార్పుకు రూ.15 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకూ ఖర్చవుతుంది. అంతే కాకుండా పాత థియేటర్లలో ఉన్న సీట్లను తొలగించి సౌకర్యవంతంగా ఉండే సీట్లు ఏర్పాటు చేయాలంటే ఒక్కో సీటుకు సుమారుగా రూ.5 వేలు ఖర్చవుతుంది. 300 నుంచి 400 వరకూ ప్రేక్షకులు కూర్చునేందుకు సీట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీనిని బట్టి సుమారుగా రూ.15 లక్షల నుంచి రూ. 20 లక్షల మొత్తం అవసరమవుతుంది. అంతే కాకుండా థియేటర్ ముందు భాగం ఆకట్టుకునే విధంగా చేసేందుకు, ఇతర మరమ్మతులకు మిగిలిన మొత్తం అవసరం అవుతుంది.

పర్సంటేజ్‌ల నుంచి అద్దెల విధానానికి మార్పు

గతంలో పెద్ద సినిమా, చిన్న సినిమా అనే తేడా లేకుండా పర్సంటేజ్ రూపేణా థియేటర్ యాజమాన్యానికి నిర్మాతలు చెల్లించేవారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పర్సంటేజ్‌ల వల్ల ఒక్కోసారి నిర్మాతలకు నష్టాలు వస్తున్నాయి. సినిమా సక్సెస్ అయినప్పుడు ఎక్కువ పర్సంటేజ్ థియేటర్ల యాజమాన్యాలకు ఇవ్వాల్సి వస్తుందన్న భావన నిర్మాతల్లో కలగడంతో మార్పు అనివార్యమైంది. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా పలు థియేటర్లు ఎగ్జిబిటర్లతో అద్దె చెల్లించే విధంగా ఏడాది, ఆపై రోజులకు

యాజమాన్యాలు అగ్రిమెంట్ చేసుకుంటున్నాయి. ప్రస్తుతం పెద్ద పట్టణాల్లో రోజుకు రూ.15 వేల వరకూ, చిన్న పట్టణాల్లో రూ.10 వేల వరకూ అద్దె చెల్లిస్తున్నారు. సినిమా ప్రదర్శన బాధ్యత ఎగ్జిబిటర్లే తీసుకుంటున్నారు. నిర్వహణ పోను లాభ, నష్టాలతో సంబంధం లేకుండా అద్దె చెల్లిస్తుండంతో కొంత మేరకు ప్రస్తుతం థియేటర్ల యజమానులకు అనుకూలంగానే ఉంది.

థియేటర్లు తగ్గినా పెరిగిన స్క్రీన్లు

ప్రస్తుతం ఒకే థియేటర్‌లో రెండు లేదా మూడు స్క్రీన్లు ఏర్పాటు చేయడం ద్వారా యాజమాన్యాలు లాభాలు పొందుతున్నాయి. ఒకే రోజు మూడు చిత్రాలను ప్రదర్శించగలుగుతున్నాయి. ఉదాహరణకు ఏలూరులో రెండు థియేటర్లలో మూడు స్క్రీన్లు, మరో రెండింటిలో రెండేసి స్రీన్లు ఏర్పాటు చేశారు. గతంలో ఒకే స్క్రీన్‌తో సినిమాను ప్రదర్శించిన థియేటర్లే.

బయ్యనగూడెంలో వస్తా


కొయ్యలగూడెం : బయ్యనగూడెంలో 'వస్తా' సినిమా షూటింగ్ జరుగుతోంది. శ్రీశ్రీ లాస్య క్రియేషన్స్ పతాకంపై నిర్మాత కేవన్ కిషోర్ నిర్మిస్తున్న చిత్రానికి జంగాల నాగబాబు దర్శకుడు. హీరోగా నడిపల్లి రఘురామ్, హీరోయిన్లుగా క్షత్రియ రేణుక, తిర్లంగి జ్యోతీశ్వరి నటిస్తున్నారు. రెండు రోజులుగా బయ్యనగూడెం పరిసర ప్రాంతాలతో చిత్రీకరణ జరుగుతోంది. హర్రర్ కథాంశం నేపథ్యంలో సినిమా రూపొందుతుందని, 21వ తేదీ నుంచి వైజాగ్, అరకు ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహిస్తామని, తిరిగి సెప్టెంబర్ 1వ తేదీ నుంచి జిల్లాలోని నిడదవోలు, కోరుమామిడి, తూర్పు గోదావరి జిల్లా మారేడుమిల్లిలో చిత్రీకరించనున్నట్టు నాగబాబు తెలిపారు. హీరో రఘురామ్ మాట్లాడుతూ తన స్వస్థలం జిల్లాలోని దొమ్మేరు అని, కిల్లింగ్ వీరప్పన్, అర్జున్ రెడ్డి చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హోరాలో హీరోగా నటించానని చెప్పారు. కాకినాడకు చెందిన రేణుక బీకాం ఫైనల్ ఇయర్ చదువుతోంది. డీజే సినిమాలో హీరోకు చెల్లెలుగా, సప్తగిరి ఎక్స్‌ప్రెస్, రారండోయ్ వేడుక చూద్దాంలో కేరక్టర్ ఆర్టిస్ట్‌గా చేశానని తెలిపింది. వస్తా సినిమాతో పాటు నూతన దర్శకుడు నిర్మిస్తున్న ఆఖరి పోరాటం, నాయకుడు చిత్రాల్లో హీరోయిన్‌గా నటిస్తున్నట్టు తెలిపింది. తణుకు చెందిన జ్యోతీశ్వరి బీకాం ఫైనల్ ఇయర్ చదువుతున్నట్టు తెలిపింది.



బయ్యనగూడెంలో వస్తా సినిమా షూటింగ్ దృశ్యం




హీరో, హీరోయిన్లు






భీమవరంలో మల్టీప్లె...



థియేటర్‌లో సినిమా ...



కొవ్వూరులో ఓ థియే...

ప్రేక్షకుడికి తప్ప...

ప్రస్తుతం టిక్కెట్ ధర...
సినిమాకు నలుగురు క...
రుగా రూ.వెయ్యి వది...
ప్రభుత్వ ధరలతో సం...
వరకూ అదనంగా వ...
కూడా ఎక్కువ ధర...
సామాన్యుడు దూరంగా...

లితే





క్స్




ప్రదర్శన



టర్‌లో లోపలి భాగం

ని భారం

లు ప్రేక్షకుడికి భారంగా మారాయి. కుటుంబ సభ్యులు వెళ్లాలంటే సుమా లించుకోవాల్సిందే. రిలీజ్ సినిమాకు బంధం లేకుండా టిక్కెట్‌కు రూ.100 యాలు చేస్తున్నారు. తినుబండారాలు కు అమ్ముతుండడంతో సినిమాకు నే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.





పీతకరం



తాడేపల్లిగూడెం :

రెండు రోజులుగా చల్లని వాతావరణం.. ఆదివారం ఎక్కువ ఇళ్లలో నాన్‌వెజ్ తప్పనిసరిగా ఉంటుంది. ఎప్పుడూ తినే చికెన్, మటన్, చేపలకు బదులుగా వేడి వేడిగా పీతల పులుసు తింటే.. ఆ రుచే వేరు. చలిగాలులు తిరుగుతున్న వేళ పీతలు అధికంగా మార్కెట్‌కు వస్తుంటాయి. వీటి రుచి తెలుసుండాలి కానీ ప్రతిరోజు పీతలు తినాలకునేవారు చాలామంది ఉంటారు. పీతల్లో చాలా రకాలు ఉంటాయి. ఇష్టాన్ని బట్టి పీతలను ఇగురు, పులుసు, వేపుడు, పీతల కేక్ వంటివి తయారు చేసుకోవచ్చు. ఎన్ని రకాలుగా చేసినా.. పీతల పులుసు రుచే వేరు. పీతల పులుసుకు ప్రత్యేకత ఉంది. పీతల్లో చుక్క పీతలు, నీటి పీతలు, పోతు పీతలు, గుడ్డు పీతలు ఉంటాయి. వీటిలో గుడ్డు పీతలు పులుసుకు బాగా పనికివస్తాయి. పీత పైభాగంలో డెక్కల పక్కగా ఉన్న భాగాన్ని కొద్దిగా పగులగొడితే సింధూరం లాంటి రంగుతో ఒక పదార్థం బయటకు వస్తుంది. ఇది గుడ్డు పీతకింద లెక్క. ఈ పీతలతో పులుసు ఎక్కువుగా చేస్తారు. పీతలను డొప్పలు తీసేసి, కాళ్లు తొలగించి, పీతను రెండు ముక్కలుగా కట్ చేస్తారు. గుడ్డుగా చెప్పే పదార్థాన్ని వేరుగా తీసి ఉంచుతారు. ఈ పీతల్లో ఉట్టి చింతపండు పులుసు, కొత్తిమీర, తెల్ల వంకాయను నాలుగు భాగాలుగా చీరికలుగా కట్ చేసి, ముక్కలను వేరు చేయకుండా ఉంచాలి. పీతల కూర మధ్య రకంగా ఉడికే సమయంలో చింతపండు పులుసు వేయాలి. ఇదే సమయంలో వంకాయ ముక్కలు, పొడుగు పచ్చిమిరపకాయలు చీరికలుగా కోసి వేయాలి. పులుసును దింపే సమయంలో కొత్తిమీర వేయాలి. వేడివేడి పులుసును వేడి వేడి అన్నంతో కలుపుకొని తినాలి. చుక్కల పీతలు అంత రుచిగా ఉండవు. డెక్కలు పెద్దవిగా ఉన్న పీతలు ముక్కలు పెద్దగా వచ్చినా గుడ్డు పీతలతో పోలిస్తే రుచి తక్కువే. అంతే కాకుండా పీతను వేపుడుగా పెట్టుకుంటారు. ఇటీవల కాలంలో పీత కేక్ కర్రీ వచ్చింది. పీత లోపల గుజ్జును పూర్తిగా డొప్ప దెబ్బతినకుండా బయటకు తీసి ఆ గుజ్జులో మషాలా దట్టించి తిరిగి డొప్పలోకి కూరి సన్నని సెగపై ఉడకబెడతారు.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న గుడ్డు పీతలు

తేనెటీగల పెంపకానికి ప్రోత్సాహం

- మిశ్రమ, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించండి
- ప్రపంచ తేనెటీగల దినోత్సవంలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ వీసీ డాక్టర్ చిరంజీవి చౌదరి

తాడేపల్లిగూడెం :

మిశ్రమ, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ఆచరించడం ద్వారా రైతులు పెట్టుబడులు తగ్గించుకోవాలని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ వీసీ డాక్టర్ చిరంజీవి చౌదరి పిలుపునిచ్చారు. వెంకట్రామన్నగూడెంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నామని, తేనెటీగల ద్వారా జరిగే పరపరాగ సంపర్కం వల్ల ఉత్పత్తిలో పెరుగుదలతో పాటు, నాణ్యత కూడా మెరుగవుతుందన్నారు. రైతుల కోసం ఉద్యాన శాఖ నిర్వహించే ప్రదర్శనలు, కార్యక్రమాల్లో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. తేనెటీగల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి రైతు ఐదుగురు రైతులను తేనెటీగల పెంపకం వైపు ప్రోత్సహించాలన్నారు. విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ ఆర్ వీఎస్‌కే.రెడ్డి మాట్లాడుతూ కేవీకేలో 2015 నుంచి తేనెటీగల పెంపకంపై శిక్షణ, ప్రదర్శన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇప్పటివరకు 220 మంది గిరిజన, గ్రామీణ రైతులకు శిక్షణ ఇచ్చినట్టు చెప్పారు. బుట్టాయగూడెం, కుక్కునూరు మండలాల్లో ఎనిమిది గ్రామాల నుంచి వంద గిరిజన కుటుంబాలకు శిక్షణతో పాటు తేనెటీగలను ఇచ్చి, వారిని సంఘంగా ఏర్పాటు చేసి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్.బి.శ్రీనివాసులు మాట్లాడుతూ శాస్త్రవేత్తలు, అధికారులు సూచించిన విధంగా పురుగుమందులను వాడడం ద్వారా పర్యావరణానికి, అదే విధంగా తేనెటీగలకు హాని కలగకుండా దిగుబడులు పొందాలన్నారు. పరిశోధన సంచాలకులు డాక్టర్ జె.దిలీప్‌బాబు మాట్లాడుతూ ఆర్‌కేవీవై కింద కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా తేనెటీగల పెంపకంపై శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఉద్యాన పంటల్లో పరాగ సంపర్కానికి తేనెటీగల ప్రాముఖ్యత అనే అంశంపై అవగాహన కల్పించారు. ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, విజయనగరం జిల్లాల నుంచి రైతులు హాజరయ్యారు. డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ డి.శ్రీహరి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎ.సుజాత, ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ కె.ఉమాజ్యోతి. పాలకమండలి సభ్యులు డాక్టర్.డి.వెంకటస్వామి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.రమాదేవి, సీనియర్ శాస్త్రవేత్త కేవీకే హెడ్, డాక్టర్ ఇ.కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ తేనెటీగల దినోత్సవ కార్యక్రమంలో బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న వీసీ డాక్టర్ చిరంజీవి చౌదరి



కార్యక్రమానికి హాజరైన ఐదు జిల్లాల రైతులు



తేనెను పరిశీలిస్తున్న వీసీ, ఇతర అధికారులు

పెన్సిల్ ముల్లుపై స్టాండ్ కెమెరా !


పెన్సిల్ ముల్లుపై చెక్కిన స్టాండ్ కెమెరా , సూక్ష్మచిత్రకారుడు కె.విజయమోహన్ (అంతరచిత్రం)

పోడూరు : పెన్సిల్ ముల్లును జాగ్రత్తగా విరగకుండా చెక్కడమే ఒక విద్య. అలాంటిది కేవలం 3, 4 మిల్లీ మీటర్ల వ్యాసార్థం ఉండే పెన్సిల్ ముల్లుపై కెమెరాను స్టాండ్‌తో పాటు చెక్కడమంటే అద్భుతమే. వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నరసాపురం పట్టణానికి చెందిన సూక్ష్మ చిత్రకారుడు కొప్పినీడి విజయమోహన్ శనివారం పెన్సిల్ ముల్లుపై స్టాండ్ కెమెరాను చెక్కి అద్భుతమైన సూక్ష్మ చిత్ర కళా ఖండాన్ని రూపొందించాడు. దీన్ని వాట్సప్ ద్వారా ఫొటోగ్రాఫర్లకు, జర్నలిస్టులకు, మిత్రులకు షేర్ చేసి ఫొటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విజయమోహన్ గతంలో పలు రికార్డులను సొంతం చేసుకున్నాడు. గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కడమే తన ధ్యేయమని విజయమోహన్ చెబుతున్నారు.

రైల్వేలో స్వచ్ఛభారత్ పాటిద్దాం

తాడేపల్లిగూడెం (తాలూకా ఆఫీస్ సెంటర్) : స్వచ్ఛ రైలు, స్వచ్ఛ భారత్‌ను నిర్వహించడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చునని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజినీర్ ఎంఏ అలీం అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌ను ఆయన సందర్శించారు. రైల్వే ప్లాట్‌ఫాం, టాయిలెట్స్ తదితర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్వచ్ఛ రైల్వే పాటిద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం అంతా కలిసి స్వచ్ఛభారత్ నిర్వహించారు. రైల్వే సీనియర్ డీఎంఎం కేజే రామకృష్ణన్, ఎస్‌టీఈ ఎస్ఎస్ జీవీరావు, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ఇ.చంద్రశేఖర్, స్టేషన్ మేనేజర్ వీవీవీ సత్యనారాయణ, సీపీఎస్‌ఆర్ వీవీవీ నాగేశ్వరరావు, వి.రమేష్ పాల్గొన్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు


ఒకే కాన్పులో జన్మించిన మగ పిల్లలు

ఆకివీడు : స్థానిక లక్ష్మీ ఆసుపత్రిలో ఒకే కాన్పులో ముగ్గురు మగ పిల్లలు శుక్రవారం జన్మించారు. పాలకోడేరు మండలం మైప గ్రామానికి చెందిన మహిళకు జన్మించిన ఈ ముగ్గురు పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని వైద్యురాలు కవిత చెప్పారు.

'బీవీఆర్ఎం' పాఠశాలకు స్వచ్ఛ విద్యాలయ జాతీయ పురస్కారం

పాలకొల్లు టౌన్: పాలకొల్లు బీవీఆర్ఎం బాలికోన్నత పాఠశాలకు జాతీయస్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కారం లభించింది. శనివారం పాఠశాల హెచ్ఎం వై.ప్రభాకరశాస్త్రికి ఎస్ఎస్ఏ జిల్లా అధికారుల నుంచి సమాచారం అందింది. సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలో స్వచ్ఛ విద్యాలయ జాతీయ పురస్కారాన్ని హెచ్ఎం ప్రభాకరశాస్త్రి అందుకోనున్నారు. పురస్కారంతో పాటు రూ.50 వేల నగదు, ప్రశంసాపత్రం అందజేస్తారు. గతేడాది అక్టోబర్‌లోను, ఈ ఏడాది జూన్‌లోనూ యూనిసెఫ్ నుంచి మరో పర్యవేక్షణ బృందం పాఠశాలను సందర్శించాయి. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తరగతి గదుల పరిశుభ్రతను పరిశీలించిన బృంద సభ్యులు ఈ పురస్కారానికి ఎంపిక చేశారని హెచ్ఎం తెలిపారు. పాఠశాలకు రెండోసారి జాతీయస్థాయి పురస్కారం లభించడంపై పట్టణ వాసులు సిబ్బందిని, విద్యార్థులను అభినందించారు.

ఇన్‌చార్జి ఐటీడీఏ పీఓగా జేసీ

ఏలూరు మెట్రో : ఇన్‌చార్జి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు వ్యవహరించనున్నారు. ఇప్పటివరకూ ఐటీడీఏ పీఓగా వ్యవహరించిన ఎస్.షాన్‌మోహన్ సీఆర్‌డీఏ జాయింట్ కమిషనర్‌గా నియమితులైన సంగతి తెలిసిందే. శనివారం ఆయన ఐటీడీఏ బాధ్యతల నుంచి వైదొలగగా జేసీ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించారు.

అంతా వట్టిదేనా?

- ఆక్వా యూనివర్సిటీ సీఎం మాటలకే పరిమితం
- టౌన్‌ఆఫ్ ఎక్స్‌పోర్ట్ ఎక్సెలెన్సీ మాటలు నీటి మూటలు
- నిరాశలో భీమవరం ప్రాంత రైతాంగం


చెరువులో రొయ్యల పట్టుబడి పడుతున్న కూలీలు

భీమవరం టౌన్ :

భీమవరంలో ఆక్వా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తానన్న సీఎం చంద్రబాబు హామీ అమలు కాలేదు. పైగా పట్టణానికి టౌన్ ఆఫ్ ఎక్స్‌పోర్ట్ ఎక్సలెన్సీ అవార్డు ప్రకటించి రెండేళ్లయినా ఇంతవరకూ ఒక్క రూపాయి కూడా కేంద్రం విడదల్చలేదు. దేశంలో ఏ ప్రాంతంలోనైనా ఏటా రూ.2 వేల కోట్ల పైబడి ఆదాయం వచ్చే ఉత్పత్తి ఆధారిత రంగం ఉంటే ఈ అవార్డును ప్రకటిస్తుంటారు. ఈ అవార్డు కింద కేంద్రం ఆ ప్రాంత అభివృద్ధికి రూ.200 కోట్లు ఇస్తుంది. ఈ అవార్డును ఇప్పటికి రెండుసార్లు(యూపీఏ ప్రభుత్వ హయాంలో ఒకసారి)భీమవరం ప్రాంతానికి ప్రకటించడమే తప్ప ఒక్కసారి కూడా నిధులు విదల్చలేదు. ఈ ఎక్సలెన్సీ నిధులతో ఆక్వా రంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఈ ప్రాంత రైతాంగం ఆశించారు. ముఖ్యంగా కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ ప్లాంట్, హేచరీలు నెలకొల్పుతారని రైతాంగం ఆశించింది. ఆక్వా పరిశ్రమ ద్వారా ఇక్కడ సాగు చేసే చేపలు, రొయ్యలను లొట్టలేసుకుని తినే పాలకులే గానీ, ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడే వారు కానరావడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇదీ ఘనత

దేశంలో ఆంధ్రప్రదేశ్ ఆక్వాసాగులో ముందంజలో ఉండగా ఇందులో పశ్చిమ గోదావరి జిల్లా వాటా అధికంగా ఉంది. జిల్లాలో రొయ్యల ఎగుమతుల ద్వారా ఏటా రూ.10 వేల కోట్ల విదేశీ మారకద్రవ్యం కేంద్రానికి సమకూరుతోంది. ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాలకు చేపల ఎగుమతుల ద్వారా ఏటా రూ.20 వేల కోట్ల ఆదాయం వస్తోంది.

ఇవీ సమస్యలు

- మార్కెట్‌లో ధర లేనప్పుడు తమ ఉత్పత్తులను ఆక్వా రైతులు కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేసుకుని ధర ఉన్నప్పుడు విక్రయించుకునే సౌకర్యం ఈ ప్రాంతంలో ప్రభుత్వపరంగా లేదు. అయినకాడికి అమ్ముకోవాల్సిన దుస్థితి.
- మరోవైపు నాణ్యమైన చేప, రొయ్య పిల్లలు రైతులకు దొరకడం గగనంగా మారింది. కాకినాడ, విశాఖ, నెల్లూరు, బంగ్లాదేశ్ తదితర ప్రాంతాల నుంచి సీడ్‌ను తెచ్చుకోవాల్సిన పరిస్థితిలో ఇక్కడి రైతాంగం ఉంది.
- యాంటీ బయోటిక్ అవశేషాల పేరుతో యూరోపియన్ యూనియన్ దేశాలు మన రొయ్యలను దిగుమతి చేసుకునేందుకు నిరాకరించే పరిస్థితులు మళ్లీ ఎదురవుతున్నాయి.
- మరో వైపు చేపల సాగు పరిస్థితి కూడా నిరాశాజనకంగానే కనిపిస్తోంది.
- ప్రభుత్వాలు రైతులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందించడంలో వెనుకబడ్డాయన్న విమర్శలు కూడా ఉన్నాయి.
- దేశంలో ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో రాష్ట్రం ముందంజలో ఉన్నా సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ (ఎంపెడా) ప్రధాన కార్యాలయం కేరళలోని కొచ్చిన్‌లో, కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ ప్రధాన కార్యాలయం చెన్నైలో, నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్యాలయం హైదరాబాద్‌లో, రాజీవ్ జల పుష్ప కేంద్రం ముంబైలో ఉంది. ఎంపెడా శాఖ ఇక్కడ ఉన్నా దాని సేవలు చిన్న రైతులకు అందడంలేదన్న విమర్శలు ఉన్నాయి.
- ఆక్వా రంగ నిపుణులు ఈ ప్రాంతంలో లేరు. కేరళ, ఒడిశా, కర్నాటక, తమిళనాడుకు చెందిన ఆక్వా రంగ నిపుణుల సేవలపైనే ఆధార పడుతున్నారు.

హామీలు అమలైతే..

రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఇక్కడ ఆక్వా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే ఎంతో మంది ఆక్వా రంగ నిపుణుల సేవలు ఈ ప్రాంతానికి లభిస్తాయి. టౌన్ ఆఫ్ ఎక్స్‌పోర్ట్ ఎక్సెలెన్సీ నిధులు మంజూరైతే చేపల చెరువుల వద్దకు వెళ్లేందుకు అవసరమైన రహదారులు, ప్రత్యేకమైన విద్యుత్ వ్యవస్థ, చెరువులకు పూర్తిస్థాయిలో నీరు సరఫరా చేసేలా కాలువల అభివృద్ధి తదితర పనులు చేపట్టవచ్చు.

మద్యం షాపును అడ్డుకున్న స్థానికులు

- మద్యం సీసాలు ధ్వంసం చేసిన మహిళలు
- నరసాపురం ఇందిరాకాలనీలో ఉద్రిక్తత


మద్యం సీసాలు ధ్వంసం చేసి ఆందోళన చేస్తున్న మహిళలు, స్థానికులు

నరసాపురం : ఆ ప్రాంతంలో ఇళ్లమధ్య మద్యం దుకాణం పెట్టాలని నరసాపురం పట్టణంలో మద్యం సిండికేట్లు ఎన్నో రోజులుగా ప్రయత్నిస్తున్నారు. అయితే స్థానికులు అడ్డుకుంటున్నారు. చివరకు మద్యం వ్యాపారులు శనివారం బరితెగించారు. చీకటిపడ్డ తరువాత దుకాణంలోకి సరుకును రవాణాచేసే ప్రయత్నం చేశారు. దీంతో స్థానికులు కోపోద్రిక్తులయ్యారు. మద్యంసీసాలు ధ్వంసం చేసి షాపు ప్రారంభంకాకుండా అడ్డుకున్నారు. రాత్రి 9 గంటల సమయంలో పట్టణంలోని 26వవార్డు ఇందిరాకాలనీలో జరిగిన ఈ ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. 26వ వార్డులో షాపు ఏర్పాటుకు చాలారోజులుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే చుట్టుపక్కల పెద్దసంఖ్యలో ఇళ్లు ఉన్నాయి. మూడు వార్డుల ప్రజలు నిత్యం ఇటువైపు తిరుగుతుంటారు. దీంతో స్థానికులు ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్‌ను కలిసి ఇళ్ల మధ్య మద్యం దుకాణం వద్దంటూ వేడుకున్నారు. విపక్ష వైఎస్సార్ సీపీ, సీపీఎం పార్టీల మద్దతు కూడా తీసుకున్నారు. అధికారులు ,ప్రజాప్రతినిధులు కూడా ఎట్టిపరిస్థితుల్లోనూ ఇక్కడ మద్యం దుకాణం పెట్టనివ్వమని వారికి హామీ ఇచ్చారు. వార్డులో మద్యం దుకాణాలు, బెల్టుషాపులు అనుమతించమని స్థానికులు బోర్డు కూడా పెట్టారు. తీరా శనివారం చీకటిపడ్డ తరువాత షాపు ఏర్పాటుకు దిగడంతో మహిళలకు ఆగ్రహం వచ్చింది. అంతేకాకుండా మద్యం వ్యాపారులు తమపై దౌర్జన్యం కూడా చేశారని, దీంతో మద్యం సీసాలు ధ్వంసం చేశామని చెబుతున్నారు. ఓట్లేసి గెలిపించినందుకు చంద్రబాబునాయుడు మా ఇళ్ల మధ్య మద్యం షాపులు పెట్టిస్తారా? అంటూ ప్రశ్నించారు. ప్రాణాలు పోయినా మా ఇళ్ల మధ్య బ్రాందీషాపు పెట్టనివ్వబోమని హెచ్చరించారు. టౌన్ ఎస్సై కె.చంద్రశేఖర్ సిబ్బందితో కలిసివచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఇదిలా ఉంటే ఇరువర్గాలు ఒకరిపై ఒకరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదులు చేశారు.

పేదలకు మందులు అందుబాటులో ఉంచాలి

ఏలూరు (మెట్రో) :

జిల్లాలోని అన్న సంజీవని జనరిక్ షాపుల ద్వారా పేదలకు మందులు అందుబాటులో ఉంచి అమ్మకాలను పెంచాలని కలెక్టర్ కాటంనేని భాస్కర్ డీఆర్‌డీఏ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో డీఆర్‌డీఏ, మెప్మా అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ 200 రకాల మందులు తక్కువ ధరకు అమ్మేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. చంద్రన్న బీమా పథకం ద్వారా లబ్ధిదారులకు చెల్లించే బీమా క్లెయిమ్‌లు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు అమలు తీరుపై అధికారులతో సమీక్షిస్తూ అర్హత గల ప్రతి గ్రూపుకు రుణాలు అందించాలన్నారు. జిల్లాలో నిరక్షరాస్యత నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

కలెక్టర్ కె.భాస్కర్

గ్రీన్ సిటీ వద్ద ఆడిటోరియం

జిల్లాలోని ఏలూరు గ్రీన్‌సిటీ వద్ద 2 ఎకరాల స్థలంలో ఆడిటోరియం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ భాస్కర్ ప్రాంతీయ పర్యాటక సంచాలకులను ఆదేశించారు. గోష్పాదక్షేత్రంలో కన్వెన్షన్ సెంటర్, ఓపెన్ ఆడిటోరియం నిర్మాణాలకు వచ్చేవారానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.

లైన్ క్లియర్

- జాతీయ రహదారి 165 విస్తరణకు ముందడుగు
- పూర్తయిన సర్వే.. ఢిల్లీ వెళ్లిన నివేదిక
- రూ.400 కోట్ల నిధుల కేటాయింపు

ఆకివీడు :

జాతీయ రహదారి నం.165 విస్తరణ కార్యక్రమంకు సర్వే పూర్తయ్యింది. అయితే మలుపులు, పల్లపు ప్రాంతాలు వంటివాటికి ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉండదు. వీటివల్ల జాతీయ రహదారిలో ప్రయాణించే భారీ వాహనాలకు ఇబ్బందులు తప్పేలా లేవు. వివరాల్లోకి వెళ్తే..

కృష్ణాజిల్లా పామర్రు నుంచి పాలకొల్లు వరకూ ఆర్ అండ్‌బీ రోడ్డుగా ఉన్న ఈ రోడ్డును ప్రారంభంలో పీపీ రహదారిగా పిలిచేవారు. స్టేట్ హైవేగా 1990లో గుర్తించారు. 1996లో జాతీయ రహదారి నం.214గా గుర్తించి జాతీయ రహదారుల శాఖకు బదలాయించారు. కాలక్రమంలో భీమవరం, జువ్వలపాలెం, కలిదిండి మీదుగా సమాంతర జాతీయరహదారిని గుర్తించి నం.214ఏ గా కూడా నామకరణం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం దీనిని పామర్రు –దిగమర్రు వరకూ 107.76 కిలోమీటర్లకు కుదించి నం.165గా మార్పు చేశారు.

అభివృద్ధికి సర్వే

ఈ క్రమంలో రహదారి విస్తరణకు ఇటీవల సర్వే చేశారు. 58 బై 020 ఉప్పుటేరు వంతెన దగ్గర నుంచి 92 బై 460 కిలోమీటరు గొంతేరు డ్రెయిన్ వరకూ రెండులైన్లు, 92 బై 460 నుంచి 106 బై 460 దిగమర్రు వరకూ 4 లైన్లుగా అభివృద్ధి చేయనున్నారు. ప్రధాన సెంటర్లలో 100 అడుగులు, మిగిలిన చోట్ల 150 అడుగులకు విస్తరించేలా సర్వే జరిపారు. అర్థమూరు గ్రామం నుంచి ఉండి వరకూ కాలువకు ఒక వైపున మాత్రమే రోడ్డు పెరిగే అవకాశం ఉన్నందున ఆ ప్రాంతంలో కేవలం 80 అడుగులకు కుదించారు. సర్వే కార్యక్రమాన్ని రెవెన్యూ, ఎన్‌హెచ్ అధికారులు పూర్తి చేశారు. ఈ ప్రాంతంలో 100 నుంచి 160 అడుగుల వరకూ 74 కల్వర్టులు, 20 వరకూ వంతెనలు నిర్మించాల్సి ఉంది. ఆరు ప్రాంతలలో రోడ్డు కంరైలు వంతెనలు నిర్మించాల్సి ఉంది. వీటి నిర్మాణానికి కేంద్ర రైల్వేశాఖ, రాష్ట్ర ప్రభుత్వం నిధులివ్వాల్సి ఉంది.



ఆకివీడు ఎస్ టర్నింగ్ వద్ద ఇరుకుగా ఉన్న 165వ నంబర్ జాతీయ రహదారి

బైపాస్ ఏరియా ఇదే..

ఎన్‌హెచ్ నెం.165 పశ్చిమ గోదావరి జిల్లాలో ఆకివీడు, ఉండి, భీమవరం, వీరవాసరం, బల్లిపాడు, దగ్గులూరు ప్రాంతాల్లో బైపాస్ రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ మేరకు సర్వే పూర్తైంది. అధికారులు బైపాస్ రోడ్డు వెళ్లే ప్రాంతంలో ఎంత భూమి సేకరించాలి అనే అంశంపై సర్వే చేసి నివేదికను కేంద్రానికి పంపించారు.

అభివృద్ధికి గీటురాళ్లు రహదారులు



అభివృద్ధికి రహదారులే గీటురాళ్లు. జాతీయ రహదారి ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే అభివృద్ధి జరిగితే గ్రామం అభివృద్ధి చెందుతుంది. ఎన్‌హెచ్ నిబంధనల మేరకు పనులు జరగాలి.

–జి.ధనరాజు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకుడు, ఆకివీడు

సర్వే నివేదిక ఢిల్లీ వెళ్లింది

జాతీయ రహదారి నెం.165 అభివృద్ధికి సర్వే పూర్తైంది. నివేదిక ఢిల్లీ పంపించారు. ఈ రహదారి అభివృద్ధికి రూ.400 కోట్లు కేటాయించారు. జాతీయ రహదారుల శాఖ అనుమతి పొందాల్సి ఉంది.

–ఆర్.భాస్కరరాజు, డీఈఈ, జాతీయ రహదారి 165, భీమవరం

పదేళ్లు పడుతుంది



జాతీయ రహదారి నెం.165ను ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే అభివృద్ధి చేస్తే ఆకివీడులాంటి గ్రామాలు పట్టణ స్థాయి అభివృద్ధిని సాధిస్తాయి. అయితే బైపాస్ రోడ్డు ప్రాంతం అభివృద్ధికి కనీసం పదేళ్లు పడుతుంది.

–గొట్టుముక్కల వెంకట సత్యనారాయణ రాజు, చాంబర్ అధ్యక్షుడు, ఆకివీడు

ఫొటోగ్రాఫర్లు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- మంత్రి మాణిక్యాలరావు సూచన
- ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

ఏలూరు (ఆర్ఆర్‌పేట) :

మారుతోన్న సాంకేతికతకు అనుగుణంగా ఫొటోగ్రఫీలో వృత్తి నైపుణ్యాన్ని పదును పెట్టుకోవల్సిన అవసరం ఉందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. స్థానిక శ్రీ సీతారామ భర్తియా కల్యాణ మండపంలో శనివారం ఫొటో ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 178వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫొటోగ్రఫీ వృత్తి సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఫొటోగ్రాఫర్‌లు మెళకువలు నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక ఎదుగుదలకు కూడా ఫొటోగ్రాఫర్లు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే బడేటి బుజ్జి మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఫొటోట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏలూరు అధ్యక్ష, కార్యదర్శులు అమీర్‌భాషా, ఎన్ఎన్‌డీ ప్రసాద్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు. తొలుత ఆర్ఆర్‌పేటలోని ఫొటోగ్రఫీ సృష్టికర్త డాగురే విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ ఫొటోగ్రాఫర్లు మధుసూదనరావు, రాఘవులు, ఎం.కృష్ణారావు, సీహెచ్ వర్మలను సత్కరించారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు, రాష్ట్ర సినీ,టీవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ అంబికాకృష్ణ, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్లు కప్పా ఉమ మాహేశ్వరరావు, పునుకొల్లు పార్థసారథి, కోమర్తి వేణుగోపాలరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఉప్పాల జగదీష్‌బాబు, జిల్లెల్లమూడి నరసింహారావు, బీజేపీ నాయకులు నాగం శివ పాల్గొన్నారు.


డాగురే విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి మాణిక్యాలరావు, ఎమ్మెల్యే బుజ్జి

హక్కుల కోసం కార్మికులు పోరాడాలి

తణుకు : కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు అమలు చేయకుంటే ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.రాజారామ్మోహన్‌రాయ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అమర వీరుల భవనంలో అనంతలక్ష్మి టెక్స్‌టైల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్ల మెప్పుకోసం కార్మిక చట్టాలను మార్చడాన్ని తీవ్రంగా విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చేవరకు ఉద్యోగ, కార్మికులకు ఎన్నో వాగ్దానాలు కుమ్మరించి, అధికారంలోకి వచ్చాక అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. అనంతరం యూనియన్ గౌరవాధ్యక్షుడు కె.రాజారామ్మోహన్‌రాయ్, అధ్యక్షుడు డీవీఎన్ వేణు, ఉపాధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, పి.దక్షిణామూర్తి, బి.రవికుమార్, ప్రధాన కార్యదర్శి పీవీ ప్రతాప్, సహాయ కార్యదర్శులు ఎం.నాగేశ్వరరావు, యు.గంగరాజు, వి.హరినారాయణ, ఎ.లక్ష్మి పాల్గొన్నారు.

ఉచిత శిక్షణపై దివ్యాంగులకు ఇంటర్వ్యూలు

ఏలూరు (సెంట్రల్) : స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం యూత్ ఫర్ జాబ్స్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉద్యోగ నైపుణ్యాలను పెంచే శిక్షణకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. యూత్‌ఫర్ జాబ్స్ నిర్వాహకులు ఇంటర్వ్యూలు చేసి పలువురిని ఎంపిక చేశారు. రెండు నెలల శిక్షణ అనంతరం వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నిర్వాహకులు చెప్పారు. శిక్షణలో ఉచిత భోజన, వసతి కల్పిస్తామన్నారు. కంప్యూటర్స్ అసిస్టెంట్స్, కాల్‌సెంటర్, హోటల్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ఇంటర్వ్యూలను నగరపాలక సంస్థ కమిషనర్ వై.సాయిశ్రీకాంత్ పర్యవేక్షించారు. ఇది ఇలా ఉండగా ఎంటర్‌ప్రైజెస్ రీసోర్స్ ప్లానింగ్ జరుగుతున్న పనితీరును పరిశీలించేందుకు ఈ గవర్నమెంట్ టీం సభ్యులు స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంకు శనివారం విచ్చేశారు. ముందుగా నగరపాలక సంస్థ కమిషనర్ సాయిశ్రీకాంత్‌ను కలుసుకుని ఈఆర్‌పీ సిస్టమ్ పనిచేస్తోన్న విధానంపై ఆరా తీశారు.

ఉపాధ్యాయ పోస్టులు మంజూరు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : జిల్లాలోని మత్స్యకార కుటుంబాలకు చెందిన పిల్లల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేయనున్న మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలకు ఉపాధ్యాయుల పోస్టులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి హేమ మునివెంకటప్ప శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పాఠశాలలకు 13 ఉపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయనున్నారు. వీటిలో ఒక ప్రిన్సిపాల్ పోస్టుతో సహా ఇంగ్లిష్, తెలుగు, హిందీ, గణితం, భౌతిక శాస్త్రం, బయొలాజికల్ సైన్స్, సాంఘిక శాస్త్రం, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్లు 4, ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఒక పోస్టు భర్తీ చేయనున్నారు. వీరితో పాటు మరో 31 మంది నాన్ టీచింగ్ సిబ్బందిని ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన తీసుకోనున్నారు.

తమ్మిలేరుకు జలకళ

చింతలపూడి : జిల్లాలోని మధ్య తరహా ప్రాజెక్టుల్లో ఒకటైన తమ్మిలేరు జలాశయంలో జలకళ ఉట్టిపడుతోంది. తమ్మిలేరుకు ఎగువ ప్రాంతమైన తెలంగాణ లో వారం రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. ఖమ్మం జిల్లాలో కురుస్తున్న వర్షాలకు తోడు పశ్చిమ గోదావరి జిల్లాలో పడుతున్న వర్షాలకు తమ్మిలేరుకు వరద నీరు వచ్చి చేరుతోంది. తమ్మిలేరు ప్రాజెక్టులో ప్రస్తుతం 334 అడుగుల నీరు నిల్వ ఉన్నట్టు తమ్మిలేరు ఇరిగేషన్ ఏఈ యు.పరమానందం శనివారం తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రాకాల్వ ద్వారా వరద నీరు ప్రాజెక్టులోకి వస్తోందని అన్నారు. తుపాను ప్రభావంతో మరో రెండు ,మూడు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ ప్రకటించడంతో ప్రాజెక్టు నీటి మట్టం గరిష్ట స్థాయికి పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఏడాది తమ్మిలేరు ప్రాజెక్టు క్రింద పశ్చిమ, కృష్ణా జిల్లాలో కలిపి 9,200 ఎకరాలు అధికారికంగాను, అనధికారికంగా ప్రధాన కాల్వకు ఇరుపక్కలా మరో 15 వేల ఎకరాలకుపైగా రైతులు సేద్యం చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిగా నిండితే పంటలకు ఇబ్బంది ఉండదని ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా ప్రాజెక్టులో 350 అడుగుల వరకు నీటిని నిల్వ చేసుకోవచ్చునని అధికారులు చెప్పారు.


లాకుల వద్ద జలకళ ఉట్టి పడుతున్న తమ్మిలేరు ప్రాజెక్టు

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నాగచంద్రారెడ్డి

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా బొమ్మారెడ్డి వెంకట నాగ చంద్రారెడ్డి నియమితులయ్యారు. శనివారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ నాగచంద్రారెడ్డిని నియమిస్తూ నియామకపు ఉత్తర్వులు ఇచ్చారు. నాగచంద్రారెడ్డి గతంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పనిచేశారు. మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు, పార్టీ నాయకులు పీవీఎస్ వర్మ, పీవీ రాఘవులు, నార్ని తాతాజీ, కొర్లఌ సుధాకర కృష్ణ, బొల్లిన నిర్మల కిశోర్, శివ పాల్గొన్నారు.

ఉపాధి సోపానానికి 'బయోమెట్రిక్' బెడద!



బయోమెట్రిక్ హాజరు తీసుకుంటున్న సిబ్బంది



ఉపాధి సోపానం ఇంటర్వ్యూలకు బారులు తీరిన దరఖాస్తుదారులు

పెనుగొండ :

స్వయం ఉపాధి సోపానంలో లబ్ధిదారుల ఎంపిక ఓ ప్రహసనంగా మారింది. ఈ ఏడాది లబ్ధిదారుల ఎంపికకు తప్పని సరిగా బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలన్న ప్రభుత్వ ఆదేశాలతో ఇటు లబ్ధిదారులు, అటు అధికారులు నానా అవస్థలు పడుతున్నారు. గ్రామాల వారీగా కేటాయించిన యూనిట్లకు 10 రెట్లు దరఖాస్తులు వచ్చాయి. పెనుగొండ మండలంలో గ్రామాల వారీగా లబ్ధిదారుల ఎంపిక శనివారం నుంచి ప్రారంభించారు. దీనికి బ్యాంక్ అధికారితో పాటు, ఎంపీడీఓ, ఎంపీపీ, మండల జన్మభూమి కమిటీ సభ్యులు హైజరై లబ్ధిదారులతో ముఖాముఖి ప్రారంభించారు. ఈ ప్రక్రియ ప్రతిసారీ జరిగే తంతే అయినా, ఈ సారి కొత్తగా బయోమెట్రిక్ హాజరు నిబంధన చేర్చారు. దీని ప్రకారం ప్రతి దరఖాస్తు దారుడు ఇంటర్వ్యూ రోజున హాజరు కోసం ట్యాబ్‌లో వేలిముద్రలు ఇవ్వాలి. వేలి ముద్రలు వేయడానికి గంటలు తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ట్యాబ్‌లు పలుమార్లు మొరాయిస్తుండడంతో వేలి ముద్రలు సేకరించడానికి సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. చిన్న గ్రామాల్లో దరఖాస్తు దారుల సంఖ్య తక్కువగానే ఉన్నా, మేజరు గ్రామాలైన సిద్ధాంతం నుంచి 445, వడలి నుంచి 220, రామన్నపాలెం నుంచి 195, పెనుగొండ నుంచి 688 దరఖాస్తులు స్వయం ఉపాధి సోపానంకు అందాయి. వీరికి వేలి ముద్రలు తీయడానికి సిబ్బంది హడలి పోతున్నారు. వేలి ముద్రలు తీయడానికే కనీసం ఒక రోజు పట్టే అవకాశం ఉండడంతో, వీరి ఎంపిక ఎప్పటికి పూర్తి చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయోమెట్రిక్ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ లబ్ధిదారులు కోరుతున్నారు.

మొదటి రోజు 59 ఎంపిక

శనివారం పెనుగొండ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన స్వయం ఉపాధి సోపానం ఎంపికకు 70మంది హాజరుకాగా 59 మందిని ఎంపిక చేసినట్టు ఎంపీడీఓ డీవీఎస్ పద్మిని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ 17, బీసీ కార్పొరేషన్ 16, కాపు కార్పొరేషన్ 23, ఎస్టీలు ముగ్గురుని ఎంపిక చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లి జాలీసురేఖ, జెడ్పీటీసీ రొంగల రవికుమార్, జన్మభూమి కమిటీ సభ్యులు కేతా సత్తిబాబు, ఉండవల్లి సత్యనారాయణ చిన్ని, సర్పంచ్‌లు వెలిచేటి బాబూరాజేంద్రప్రసాద్, కుడుపూడి సూర్యభాస్కరరావు, పమ్మి మురళీవెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పోడూరి సత్యనారాయణ, జి.రత్నకుమారి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో మార్టేరులోని వేంకటేశ్వరస్వామి

పెనుమంట్ర : మార్టేరులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే ఆలయ కమిటీ అధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, తోమాల సేవ చేశారు. అనంతర సహస్రనామార్చన చేసి వివిధ రకాల పూలు, పండ్లతో స్వామిని అలంకరించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నసమారాధన చేశారు.

బీమాతో భరోసా

పెనుగొండ : ప్రతి కుటుంబాన్ని ఆపదలో ఆదుకోవడానికి చంద్రన్న బీమాను ప్రవేశ పెట్టారని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. తామరాడకు చెందిన కానూరి భద్రమ్మకు చంద్రన్న బీమా ద్వారా వచ్చిన రూ.5 లక్షలు చెక్కు అందచేశారు. ఎన్ఎఫ్‌బీఎస్ ద్వారా చిక్కాల రుక్మిణికి వచ్చిన సహాయాన్ని అందించారు. సర్పంచ్ గుబ్బల కృష్ణవేణి, ఎంపీటీసీ కట్టా దుర్గాభవాని, యువత అధ్యక్షుడు కట్టా గణేష్, టీడీపీ అధ్యక్షుడు మామాజీ, గుబ్బల వెంకటేశ్వరరావు, మామిడిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

పోడూరు : అధిక వర్షాలతో వరి రైతులు అప్రమత్తంగా ఉండాలని పాలకొల్లు ఏడీఏ ఎల్‌బీవీ సత్యనారాయణ సూచించారు. పోడూరు, పెనుమదం, కవిటం, గుమ్మలూరు, వేడంగి గ్రామాల్లో శనివారం ఆయన ఏఓ టి.సత్యానందంతో కలసి పర్యటించారు. వరి చేలను పరిశీలించి రైతులకు సూచనలిచ్చారు. రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నందున పల్లపు ప్రాంతాల్లో చేలల్లో వర్షం నీటిని బయటకు తరలించాలని చెప్పారు. మరో రెండు, మూడు రోజులు వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున పంట బోదెల్లో నీటి మట్టం తగ్గించాలని కూడా ఇరిగేషన్ అధికారులకు సూచించినట్టు ఏడీఏ సత్యనారాయణ తెలిపారు. మురుగు బోదెల్లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండే తూడు, గుర్రపు డెక్కను కూడా తొలగించాలని రైతులకు చెప్పారు. ఏఈఓలు డి.శేషుప్రసాద్, డి.బాలత్రిపురసుందరి, ఎంపీఈఓలు అధికారుల వెంట ఉన్నారు.

పోడూరులో 33.6 మిల్లీమీటర్ల వర్షపాతం

పోడూరు : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో గ్రామాల్లో జనజీవనం స్తంభించింది. శుక్రవారం మధ్యాహ్నం నుంచి పలు దఫాలుగా శనివారం సాయంత్రం వరకు వర్షం కురిసింది. పోడూరు, పెనుమదం, పండిత విల్లూరు, కవిటం, వేడంగి, మట్టపర్రు, జిన్నూరు తదితర గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లో వీధులు జలమయమయ్యాయి. శనివారం ఉదయం నాటికి మండలంలో 33.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ కె.శ్రీరమణి తెలిపారు.

పండితవిల్లూరులో తాటాకిల్లు దగ్ధం



పండితవిల్లూరులో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన తాటాకిల్లు



కాలిబూడిదైన వస్తువులు

పోడూరు : పండితవిల్లూరు గ్రామంలోని అశోక్‌నగర్‌లో శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మూడు కుటుంబాలు నివసిస్తున్న తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం.. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో అందులో నివసిస్తున్న కేదాసి సూర్యాకాంతం, కేదాసి

రూ.2 లక్షల ఆస్తి నష్టం

సామ్యేలు, కేదాసి విద్యాసాగర్ కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలాయి. అగ్ని ప్రమాదంలో గృహోపకరణాలు, వంట సామగ్రి, దుస్తులు పూర్తిగా కాలిపోయాయి. స్థానికులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. గ్రామస్తుల సమాచారంతో పాలకొల్లు నుంచి అగ్నిమాపక వాహనం ఆ ప్రదేశానికి చేరుకుంది. తాటాకిల్లుపై పూర్తిగా ప్లాస్టిక్ బరకం కప్పి ఉంచడం వల్ల వర్షం కురిసినా ఆకులు తడవకుండా పొడిగా ఉన్నాయి. దీంతో షార్ట్ సర్క్యూట్ జరిగిన వెంటనే ఇంటి పైకప్పు పూర్తిగా కాలిపోయింది. వీఆర్వో బి.శ్రీనివాసరావు, ఆర్ఐ అన్నపూర్ణ ప్రమాద వివరాలను సేకరించి తహసీల్దార్‌కు తెలిపారు.

22న పోడూరులో ఆహార సలహా సంఘ సమావేశం

ఆచంట : ఆచంట, పోడూరు మండలాల ఆహార సలహా సంఘం సమావేశం ఈ నెల 22 మధ్యాహ్నం 3 గంటలకు పోడూరు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు తహిశీల్దారు కె.రాజేంద్రప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. నరసాపురం సబ్‌కలెక్టరు సుమిత్‌కుమార్‌గాంధీ అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి కమిటీ సభ్యులు విధిగా హాజరు కావాలని కోరారు.

ఎలుకల మందు పంపిణీ వాయిదా

పోడూరు : వర్షాలు అధికంగా కురుస్తున్నందున మండలంలో 'సామూహిక ఎలుకల నిర్మూలన' కార్యక్రమాన్ని వాయిదా వేసినట్టు వ్యవసాయాధికారి టి.సత్యానందం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణం అనుకూలించిన తర్వాత రైతులకు ఎలుకల మందు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.

వెండితెర



ఆచంట	
కల్యాణచక్రవర్తి	: నేనే రాజు నేనే మంత్రి
పెనుగొండ	
మినర్వా	: జయ జానకి నాయక
వల్లూరు	
విజయకృష్ణ	: జయ జానకి నాయక
పాలకొల్లు	
గీతా అన్నపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
మారుతి	: లై
దాసరి మినీ	: దువ్వాడ జగన్నాథం
శ్రీనివాస డీలక్స్	: జయ జానకి నాయక
శ్రీనివాస మినీ	: నిన్ను కోరి
శ్రీనివాస డీటీఎస్	: గ్రీన్‌కార్డు
తణుకు	
శ్రీలక్ష్మి	: జయ జానకి నాయక
మినీ లక్ష్మి	: లై
నరేంద్ర	: నేనేరాజు నేనే మంత్రి
మినీ నరేంద్ర	: నేనేరాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
ప్రత్యూష	: ఫిదా, లై
శ్రీ చిత్ర	: గౌతమ్ నంద
అత్తిలి	
వెంకట్రామా	: ఫిదా
కనకదుర్గ	: నక్షత్ర

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

7. 'మీనాబజార్‌'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

9. ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసి 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బరౌనీ
4) ఖాఫీఖాన్

10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

12. కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఙదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతూహల
3) మానస కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) తుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) శీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

20. కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్

24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్య పాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు

27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిత్రుడు 4) నాదముని

29. కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్

35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

41. 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయొలిన్ 3) షెహనాయ్
4) తబలా

44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

45. సరైన జత ఏది?
1) బైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

50. అశ్వమేథ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమేట్ 2) చరమ
3) దద్రీక 4) అధివస

51. దోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇగ్నేషియేస్ లయోలా
4) మార్టిన్ లూథర్

55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్తూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్ఠుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

57. ఎన్టీఆర్ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

59. కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
1) చిదంబర స్టేడియం
2) చిన్నస్వామి స్టేడియం
3) వాంఖెడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
a) 7 b) 19 c) 18
d) 9 e) 22

2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
a) 40 b) 50 c) 25
d) 70 e) 80

3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
a) 15810 b) 18728
c) 16728 d) 14728
e) 12728

4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
a) 8 b) 3 c) 12
d) 16 e) None of these

5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
a) 548 b) 505 c) 620
d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178

6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
a) May b) March
c) April d) January
e) None of these

7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
a) A b) E c) D
d) F e) None of these

8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
a) January, March
b) March, April
c) April, May
d) January, February
e) None of these






9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
a) One b) Three
c) Two d) Four
e) None

10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
a) 8 % b) 10%
c) 15% d) 18%
e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
a) 2005 b) 2006
c) 2008 d) 2009
e) 2010

12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
a) 150% b) 250%
c) 450% d) 350%
e) None of these

13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
a) 32% b) 37%
c) 42% d) 46%
e) 29%

14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
a) 400 b) 1600
c) 1800 d) 900
e) None of these

15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
a) 7 : 8 b) 8 : 5
c) 5 : 8 d) 7 : 9
e) None of these

Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
a) 204 b) 180 c) 193
d) 191 e) 229

17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
a) 5 b) 8 c) 13
d) 12 e) 18

18. What is the number of students who like exactly two drinks out of the given three options?
a) 221 b) 223 c) 227
d) 229 e) 231

19. What is the number of students who like at least one drink?
a) 455 b) 465
c) 475 d) 485
e) 500

20. What is the number of students who like at least two drinks?
a) 232 b) 234
c) 236 d) 238
e) 240

21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
$3 + 340 = ?^3$
$343 = ?^3$
$? = 7$ ***Ans: a***

2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
$156 + ? + 26 = 252$
$? = 70$ ***Ans: d***

3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
$324 \times 6 + 1849 \times 7.5 = ?$
$? = 15811 \cong 15810$ ***Ans: a***

4. $\frac{6^4}{36^4} \times \left(3^3 \times 2^3\right)^4 = 6^{?+5}$
$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
$\therefore ? = 8 - 5 \Rightarrow 3$ ***Ans: b***

5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
$8 \times 86 = ? + 181$
$688 = 181 + ?$
$? = 507 \cong 505$ ***Ans: b***

6. In April:
$= \frac{167}{187+146+130+326+167+180} \times 100$
$= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***

7. For Only 'D' continuous increment available. ***Ans: c***

8. In January & February, kid's garments production is equal. ***Ans: d***

9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
= 1106
25% ⇒ ¼ × 1106 = 277
Only company 'D' has more than 277 ***Ans: a***

10. Required % $= \frac{180-160}{180} \times 100\%$
= 11.11% ***Ans: e***

11. In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250 ***Ans: c***


12. Req.% $= \frac{350-100}{100} \times 100 = 250\%$ ***Ans: b***

13. Req.% $= \frac{250+300}{150+300+250+200+450+350} \times 100$
≅ 32% ***Ans: a***

14. Required average
$= \frac{200+250+100+350+400+500}{6}$
$= \frac{1800}{6} = 300$ ***Ans: e***

15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
7 : 8 ***Ans: a***

16. Number of students who do not like any drink = 7% ⇒ 35
Total students ⇒ 100%
$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$




No. of students who only like milk = 191 ***Ans: d***

17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***

18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***

19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***

20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 ***Ans: c***

21.


Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
∴ Remaining distance = 30 km
time $= \frac{30}{40+50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
= 20 min
∴ They meet at 10:20 a.m. ***Ans: c***

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పుగా ఉంటుంది






గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

అంకెలు కలపండి.. రంగులు వేయండి



రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు భవన్స్ విద్యార్థులు


ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

తాడేపల్లిగూడెం : అనంతపురం జిల్లాలో ఈ నెల 21నుంచి 23 వరకు జరగబోయే రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో పెదతాడపల్లి భారతీయ విద్యాభవన్స్ విద్యార్థులు ఎంపికైనట్టు ప్రిన్సిపల్ రాజీవ్‌కుమార్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ విభాగంలో అంకిత్, అమిత్, సీనియర్ విభాగంలో ఆకాష్ ఎంపికయ్యారు. వీరికి చైర్మన్ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అభినందనలు తెలిపారు.

నేడు జాతీయ స్థాయి ఏకపాత్రాభినయ పోటీలు


తాడేపల్లిగూడెం (తాలూకా ఆఫీస్ సెంటర్) : తాడేపల్లిగూడెం కళాపరిషత్ వారిచే జాతీయ స్థాయి ఏకపాత్రాభినయ పోటీలు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు తాడేపల్లిగూడెం బీవీఆర్ కళాకేంద్రంలో నిర్వహిస్తున్నట్లు కళాపరిషత్ నిర్వాహకులు, నటులు, దర్శకులు కోపల్లె శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో ఎన్నిక చేయబడిన 18 మంది కళాకారులు వివిధ పాత్రలను ప్రదర్శిస్తారని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కళాభిమానులను, కళాకారులకు, పట్టణ ప్రముఖులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లాలో 26.8 మిల్లీమీటర్ల వర్షపాతం

ఏలూరు (మెట్రో) : జిల్లా వ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 26.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు సీపీఓ బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 48 మండలాల్లో వర్షపాతం వివరాలను ఆయన తెలిపారు. జీలుగుమిల్లి 40.4, బుట్టాయిగూడెం 31.8, పోలవరం 32.4, తాళ్లపూడి 41.8, గోపాలపురం 26.4, కొయ్యలగూడెం 22.4, జంగారెడ్డిగూడెం 18.2, టి.నర్సాపురం 29.4, చింతలపూడి 45.2, లింగపాలెం 36.2, కామవరపుకోట 14.8, ద్వారకా తిరుమల 10.6, నల్లజర్ల 12.6, దేవరపల్లి 40.2, చాగల్లు 28.2, కొవ్వూరు 22.2, నిడదవోలు 38.6, తాడేపల్లిగూడెం 29.4, ఉంగుటూరు 16.6, భీమడోలు 15.4, పెదవేగి 16.4, పెదపాడు 35.8, ఏలూరు 37, దెందులూరు 24.6, నిడమర్రు 27.2, గణపవరం 29, పెంటపాడు 31, తణుకు 21.8, ఉండ్రాజవరం 16.2, పెరవలి 19.2, ఇరగవరం 33.2, అత్తిలి 35.4, ఉండి 17.4, ఆకివీడు 14.4, కాళ్ల 8.4, భీమవరం 16.4, పాలకోడేరు 15.4, వీరవాసరం 18, పెనుమంట్ర 27.6, పెనుగొండ 26.8, ఆచంట 28.4, పోడూరు 32.6, పాలకొల్లు 38, యలమంచిలి 37.4, నరసాపురం 15, మొగల్తూరు 10.4, కుకునూరు 26, వేలేరుపాడు 65.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఆయన చెప్పారు. అత్యధికంగా వేలేరుపాడు మండలంలో 65.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందన్నారు.

నేటి నుంచి రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

పాలకొల్లు అర్బన్ : పట్టణంలోని కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఆదివారం నుంచి బుధవారం వరకు రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ కార్యదర్శి గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.రఘురామ్ శనివారం విలేకరులకు తెలిపారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి పురుష, మహిళా క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. 23వ తేదీ సాయంత్రం 4 గంటలకు విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

పవిత్రాలతో అలంకరించిన వెంకటేశ్వర స్వామి, పవిత్రాలతో జగన్నాథుడు, పవిత్రాలతో శోభిల్లుతున్న ఆళ్వార్లు

నేత్ర పర్వంగా శ్రీనివాసుడి పవిత్రారోహణ

వైభవంగా పవిత్రాంగ హోమం, శాంతి హోమం

దేవరపల్లి : శ్రీవారి క్షేత్ర ఉపాలయమైన లక్ష్మీపురం వెంకటేశ్వర జగన్నాథ స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం శ్రీవారి పవిత్రారోహణను అర్చకులు వైభవోపేతంగా నిర్వహించారు. యాగశాలలో ఉంచిన పవిత్రాలకు తొలుత ఆలయ అర్చకులు, పండితులు, ఆగమ విద్యార్థులు వేద మంత్రోచ్ఛరణలతో ఆలయ ప్రదక్షిణలను నిర్వహించారు. అనంతరం దివ్య పవిత్రాలను శ్రీ వారి మూలవిరాట్‌పైన, ఉభయ దేవేరులైన పద్మావతి, ఆండాళ్ అమ్మవార్లపై ఉంచారు. ఆలయంలో కొలువైన జగన్నాథుడు, ఆళ్వార్‌లపై ఈ పవిత్ర మాలలను వేశారు. అనంతరం ఆలయ యాగశాలలో పవిత్రాంగ హోమం, శాంతి హోమాలను ఆలయ పండితులు, ఆగమ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వేండ్ర త్రినాథరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అన్నపూర్ణ దేవికి బంగారు బొట్టు సమర్పణ


అన్నపూర్ణ దేవి అమ్మ వారికి బంగారు బొట్టును అందజేస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్) : పంచారామక్షేత్రం గునుపూడి ఉమా సోమేశ్వర జనార్ధన స్వామివారి ఆలయంలో కొలువైన అన్నపూర్ణ దేవి అమ్మవారికి శనివారం ఆలయ చైర్మన్ వేగేశ్న రంగరాజు, సత్యవతి దంపతులు 8 గ్రాముల బంగారు బొట్టు సమర్పించారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు, ఈఓ కేశవకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారికి బంగారు తీర్థపు గిన్నె సమర్పణ


బంగారు తీర్థపు గిన్నెను చూపిస్తున్న ఆలయ ఈఓ త్రినాథరావు

దేవరపల్లి : ద్వారకాతిరుమల చిన వెంకన్నకు ఒక అజ్ఞాత భక్తుడు శనివారం రూ.6.16 లక్షలు విలువైన బంగారు తీర్థపు గిన్నెను సమర్పించాడు. ఉంగుటూరు మండలం కై కరం గ్రామానికి చెందిన ఆ భక్తుడు ముందుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఆలయ వీఐపీ లాంజ్‌లో రూ. 6,16,230 లు విలువ చేసే, 238 గ్రాముల బరువైన బంగారు తీర్థపు గిన్నెను ఆలయర్థో వేండ్ర త్రినాధరావుకు అందజేశారు. నిత్యం గర్భాలయంలో స్వామి వారికి జరిగే కైంకర్యాలకు ఈ గిన్నెను వినియోగించాలని దాత ఈఓను కోరారు. దాతను ఈవో త్రినాథరావు అభినందించారు.

అండర్-19 పోటీలకు జిల్లా జట్ల ఎంపిక


పోటీ పడుతున్న క్రీడాకారులు

తాడేపల్లిగూడెం రూరల్ : ఆరుగొలను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం అండర్-19 బాలుర జిల్లా జట్లు ఎంపిక నిర్వహించారు. కబడ్డీ, హ్యాండ్‌బాల్, సాఫ్ట్‌బాల్, త్రోబాల్, చెస్ విభాగాల్లో ఎంపిక జరిగింది. కబడ్డీలో ఏపీజీడబ్ల్యూఆర్ (కేఆర్‌పురం), డీఎన్‌ఆర్ కాలేజీ (భీమవరం), హ్యాండ్‌బాల్‌లో ఎస్‌పీబీపీటీ (ఏలూరు), భారతీయ విద్యాభవన్స్ (పెదతాడేపల్లి) వరుసగా విన్నర్, రన్నర్‌గా నిలిచారు. చెస్‌లో ఉదయ్‌కిరణ్ (నారాయణ కాలేజీ, ఆర్.కిరణ్‌బాబు (ఏపీఎస్‌డబ్ల్యూఆర్ , ఎల్‌బీ చర్ల), సీహెచ్‌వీ కృష్ణ (నిడదవోలు), ఎస్‌వీబీ అజయ్ (శశి, తాడేపల్లిగూడెం), కె.జాషువా (సీఆర్ఆర్, ఏలూరు), త్రో బాల్ నుంచి 14, బేస్ బాల్ నుంచి 16 మంది, సాఫ్ట్‌బాల్‌లో 16మందిని రాష్ట్ర పోటీలకు ఎంపిక చేశారు. ఉదయం నుంచి వర్షం పడుతున్నప్పటికీ పోటీలను యథావిధిగా నిర్వహించారు. క్రీడామైదానం బురదమయంగా మారడంతో పడుతూ లేస్తూనే ఆటల పోటీల్లో క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలను ప్రిన్సిపల్ జి.ఇజ్రాయేల్, జిల్లా కార్యదర్శి ఎ.ఐజాక్, ఆదిరెడ్డి సత్యనారాయణ, కె.జయరాజు, పీడీ కుమార్‌రాజా, నాగమణి, బాపూజీ, కనకరావు పర్యవేక్షించారు.

21, 22 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు

ఏలూరు (ఆర్ఆర్ పేట) : స్థానిక గవరవరంలోని సెయింట్ థెరిస్సా స్వయం ప్రతిపత్తి మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 21, 22 తేదీల్లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రీసెట్ అడ్వాన్స్‌మెంట్ ఇన్ టెక్నికల్ ఫీల్డ్స్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ మేథమెటిక్స్ అనే అంశంపై అంతర్జాతీయ స్థాయిలో సదస్సు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పి.మెర్సీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎ.ఏసుబాబు, ఇథియోపియా బులేహోరా యూనివర్సిటీ నుండి జె.శర్వానన్, సీఆర్ఆర్ కళాశాల గణిత విభాగాధిపతి వి.రాధాకృష్ణ మూర్తి, పాండిచ్చేరికి చెందిన స్పెక్ట్రం సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రౌషన్‌కుమార్ సింగ్ హాజరవుతారన్నారు. తమ కళాశాల గణిత విభాగాధిపతి కేఎల్ సరస్వతి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి బి.అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరుగుతుందన్నారు.



తెరతరాల చరిత

సినిమా అంటే ఓ క్రేజ్.. ఓ అద్భుత ప్రపంచం. సామాన్యుడి నుంచి స్థితిమంతుడి వరకు తమ జీవితాలను సినిమాల్లోని పాత్రలకు అన్వయించుకుని మురిసిపోతుంటారు. హీరో, హీరోయిన్లను అనుకరిస్తూ ముందుకుసాగుతుంటారు. ఇంకా చెప్పాలంటే ప్రజల జీవితాల్లో సినిమాలు ఓ భాగమైపోయాయి. సినిమాలు ప్రదర్శించే థియేటర్లలో కాలక్రమేణా అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ఒకప్పటి టూరింగ్ టాకీస్‌ల నుంచి నేటి మల్టీప్లెక్స్‌ల స్థాయికి చేరుకున్నాయి. అడుగడుగునా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అబ్బుర పరుస్తున్నాయి. సాంకేతికత పుణ్యమా అని భారీనష్టాల నుంచి లాభాల దిశగా థియేటర్లు పయనిస్తున్నాయి. సినిమా థియేటర్ల ప్రస్థానంపై ఈ వారం సండే స్పెషల్.

కొవ్వూరు రూరల్ : జిల్లాలో ఒకప్పుడు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లిన సినిమా థియేటర్లు దశాబ్ద కాలం నుంచి రెండేళ్ల కిందటి వరకు భారీ నష్టాలతో మూతపడ్డాయి. చాలా థియేటర్లు షాపింగ్ కాంప్లెక్స్‌లుగా, రైస్‌మిల్లులుగా రూపాంతరం చెందాయి. పాతతరంలో ఎన్ని థియేటర్లు ఉన్నా తక్కువ సంఖ్యలో సినిమాలు విడుదలవడం వల్ల ఎక్కువ రోజులు ఆడి థియేటర్ల యజమానులకు లాభాలు పండించేవి. రానురాను వారం ఆడితే చాలు అనే స్థాయికి సినిమాలు మారిపోవడంతో థియేటర్ల యజమానులకు కష్టాలు మొదలయ్యాయి.

జిల్లాలో ప్రస్తుతం 100 థియేటర్లు

ఒకప్పుడు పల్లెటూళ్లలో టూరింగ్ టాకిస్‌లు ఉండేవి. చుట్టూ తడికలు కట్టి రాత్రిపూట మాత్రమే సినిమా ప్రదర్శించేవారు. వాటిస్థానంలో సినిమా థియేటర్లు వచ్చాయి. ఇరవై ఏళ్ల కిందట సుమారుగా 200 సినిమా థియేటర్లు జిల్లాలో ఉండేవి. అయితే రానురాను వీటి నిర్వహణ తలకు మించిన భారం కావడంతో పల్లెలతో పాటు పట్టణాల్లో కూడా మూతపడ్డాయి. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సుమారు 100 థియేటర్లు ఉన్నాయి. వీటిలో సుమారుగా 75 శాతం ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టుగా మార్పులు చేస్తున్నారు. ప్రేక్షకుల సౌకర్యార్థం సెంట్రల్ ఏసీ, ఈజీ చైర్స్, డీటీఎస్–డాల్బీ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సినిమా ప్రదర్శించడంతో తిరిగి సినిమా థియేటర్లు పూర్వ వైభవాన్ని పొందుతున్నాయని చెప్పవచ్చు. జిల్లాలో కొత్తగా థియేటర్లు నిర్మాణంలో ఉన్నాయంటే లాభాలు బాగున్నాయని అర్థం చేసుకోవచ్చు.





01 : కొవ్వూరులో పాత గోపి థియేటర్
02 : ఆధునికీకరణ తర్వాత ప్రస్తుత గాయత్రి థియేటర్ (పాత గోపి థియేటర్)

రీల్ నుంచి శాటిలైట్ వైపు

సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో రీల్ నుంచి శాటిలైట్‌కు మార్పు చెంది నేడు సినిమా ప్రదర్శన జరుగుతోంది. థియేటర్ యాజమాన్యాలకు కూడా కొంత నిర్వహణ ఖర్చులు తగ్గడంతో ప్రస్తుతం లాభసాటిగానే ఉందని పలువురు యజమానులు చెబుతున్నారు. కొత్త సినిమా రిలీజ్ అయితే శాటిలైట్ ద్వారా యూఎఫ్ఓ, క్యూబ్, ఆర్గవిస్టన్ వంటి సంస్థలు నేరుగా థియేటర్లలో సినిమాను ప్రదర్శిస్తున్నారు. గతంలో ఇద్దరు ఆపరేటర్లు, ఇద్దరు హెల్పర్లు పనిచేసే స్థానంలో ఇప్పుడు ఇద్దరు పనిచేస్తే చాలు. దీంతో సిబ్బంది వేతనాల ఖర్చు తగ్గింది. శాటిలైట్ ద్వారా సినిమాలను ప్రదర్శిస్తుండడంతో ఎన్నిసార్లు వేసినా క్వాలిటీలో ఎటువంటి మార్పు రాదు. అదే రీల్ ద్వారా ప్రదర్శిస్తే రీల్ నలిగి క్వాలిటీలో తేడా వచ్చేది.

సాంకేతిక మార్పులకు రూ.కోటి ఖర్చు

ప్రేక్షకుడికి సౌకర్యంగా ఉండేలా నేటి సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించుకుని థియేటర్లను మార్పు చేయాలంటే ప్రస్తుతం రూ. కోటి వరకూ పెట్టుబడి అవసరమవుతుంది. ముఖ్యంగా సౌండ్ సిస్టమ్ (డీటీఎస్) మార్పుకు రూ.15 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకూ ఖర్చవుతుంది. అంతే కాకుండా పాత థియేటర్లలో ఉన్న సీట్లను తొలగించి సౌకర్యవంతంగా ఉండే సీట్లు ఏర్పాటు చేయాలంటే ఒక్కో సీటుకు సుమారుగా రూ.5 వేలు ఖర్చవుతుంది. 300 నుంచి 400 వరకూ ప్రేక్షకులు కూర్చునేందుకు సీట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీనిని బట్టి సుమారుగా రూ.15 లక్షల నుంచి రూ. 20 లక్షల మొత్తం అవసరమవుతుంది. అంతే కాకుండా థియేటర్ ముందు భాగం ఆకట్టుకునే విధంగా చేసేందుకు, ఇతర మరమ్మతులకు మిగిలిన మొత్తం అవసరం అవుతుంది.

పర్సంటేజ్‌ల నుంచి అద్దెల విధానానికి మార్పు

గతంలో పెద్ద సినిమా, చిన్న సినిమా అనే తేడా లేకుండా పర్సంటేజ్ రూపేణా థియేటర్ యాజమాన్యానికి నిర్మాతలు చెల్లించేవారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పర్సంటేజ్‌ల వల్ల ఒక్కోసారి నిర్మాతలకు నష్టాలు వస్తున్నాయి. సినిమా సక్సెస్ అయినప్పుడు ఎక్కువ పర్సంటేజ్ థియేటర్ల యాజమాన్యాలకు ఇవ్వాల్సి వస్తుందన్న భావన నిర్మాతల్లో కలగడంతో మార్పు అనివార్యమైంది. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా పలు థియేటర్లు ఎగ్జిబిటర్లతో అద్దె చెల్లించే విధంగా ఏడాది, ఆపై రోజులకు

యాజమాన్యాలు అగ్రిమెంట్ చేసుకుంటున్నాయి. ప్రస్తుతం పెద్ద పట్టణాల్లో రోజుకు రూ.15 వేల వరకూ, చిన్న పట్టణాల్లో రూ.10 వేల వరకూ అద్దె చెల్లిస్తున్నారు. సినిమా ప్రదర్శన బాధ్యత ఎగ్జిబిటర్లే తీసుకుంటున్నారు. నిర్వహణ పోను లాభ, నష్టాలతో సంబంధం లేకుండా అద్దె చెల్లిస్తుండంతో కొంత మేరకు ప్రస్తుతం థియేటర్ల యజమానులకు అనుకూలంగానే ఉంది.


థియేటర్లు తగ్గినా పెరిగిన స్క్రీన్లు

ప్రస్తుతం ఒకే థియేటర్‌లో రెండు లేదా మూడు స్క్రీన్లు ఏర్పాటు చేయడం ద్వారా యాజమాన్యాలు లాభాలు పొందుతున్నాయి. ఒకే రోజు మూడు చిత్రాలను ప్రదర్శించగలుగుతున్నాయి. ఉదాహరణకు ఏలూరులో రెండు థియేటర్లలో మూడు స్క్రీన్లు, మరో రెండింటిలో రెండేసి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. గతంలో ఒకే స్క్రీన్‌తో సినిమాను ప్రదర్శించిన థియేటర్లే.





భీమవరంలో మల్టీప్లెక్స్



థియేటర్‌లో సినిమా ప్రదర్శన



కొవ్వూరులో ఓ థియేటర్‌లో లోపలి భాగం

ప్రేక్షకుడికి తప్పని భారం

ప్రస్తుతం టిక్కెట్ ధరలు ప్రేక్షకుడికి భారంగా మారాయి. సినిమాకు నలుగురు కుటుంబ సభ్యులు వెళ్లాలంటే సుమారుగా రూ.వెయ్యి వదిలించుకోవాల్సిందే. రిలీజ్ సినిమాకు ప్రభుత్వ ధరలతో సంబంధం లేకుండా టిక్కెట్‌కు రూ.100 వరకూ అదనంగా వసూలు చేస్తున్నారు. తినుబండారాలు కూడా ఎక్కువ ధరకు అమ్ముతుండడంతో సినిమాకు సామాన్యుడు దూరంగానే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

బయ్యనగూడెంలో వస్తా

కొయ్యలగూడెం : బయ్యనగూడెంలో 'వస్తా' సినిమా షూటింగ్ జరుగుతోంది. శ్రీశ్రీ లాస్య క్రియేషన్స్ పతాకంపై నిర్మాత కేఎన్ కిషోర్ నిర్మిస్తున్న చిత్రానికి నూతన జంగాల నాగబాబు దర్శకుడు. హీరోగా నడిపల్లి రఘురామ్, హీరోయిన్లుగా క్షత్రియ రేణుక, తిర్లంగి జ్యోతీశ్వరి నటిస్తున్నారు. రెండు రోజులుగా బయ్యనగూడెం పరిసర ప్రాంతాలతో చిత్రీకరణ జరుగుతోంది. హర్రర్ కథాంశం నేపథ్యంలో సినిమా రూపొందుతుందని, 21వ తేదీ నుంచి వైజాగ్, అరకు ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహిస్తామని, తిరిగి సెప్టెంబర్ 1వ తేదీ నుంచి జిల్లాలోని నిడదవోలు, కోరుమామిడి, తూర్పు గోదావరి జిల్లా మారేడుమిల్లిలో చిత్రీకరించనున్నట్టు నాగబాబు తెలిపారు. హీరో రఘురామ్ మాట్లాడుతూ తన స్వస్థలం జిల్లాలోని దొమ్మేరు అని, కిల్లింగ్ వీరప్పన్, అర్జున్ రెడ్డి చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హోరాలో హీరోగా నటించానని చెప్పారు. కాకినాడకు చెందిన రేణుక బీకాం ఫైనల్ ఇయర్ చదువుతోంది. డీజే సినిమాలో హీరోకు చెల్లెలుగా, సప్తగిరి ఎక్స్‌ప్రెస్, రారండోయ్ వేడుక చూద్దాంలో కేరక్టర్ ఆర్టిస్ట్‌గా చేశానని తెలిపింది. వస్తా సినిమాతో పాటు నూతన దర్శకుడు నిర్మిస్తున్న ఆఖరి పోరాటం, నాయకుడు చిత్రాల్లో హీరోయిన్‌గా నటిస్తున్నట్టు తెలిపింది. తణుకు చెందిన జ్యోతీశ్వరి బీకాం ఫైనల్ ఇయర్ చదువుతున్నట్టు తెలిపింది.



బయ్యనగూడెంలో వస్తా సినిమా షూటింగ్ దృశ్యం



హీరో, హీరోయిన్లు







ప్రీతకరం

తాడేపల్లిగూడెం :

రెండు రోజులుగా చల్లని వాతావరణం.. ఆదివారం ఎక్కువ ఇళ్లలో నాన్‌వెజ్ తప్పనిసరిగా ఉంటుంది. ఎప్పుడూ తినే చికెన్, మటన్, చేపలకు బదులుగా వేడి వేడిగా పీతల పులుసు తింటే.. ఆ రుచే వేరు. చలిగాలులు తిరుగుతున్న వేళ పీతలు అధికంగా మార్కెట్‌కు వస్తుంటాయి. వీటి రుచి తెలుసుండాలి కానీ ప్రతిరోజు పీతలు తినాలకునేవారు చాలామంది ఉంటారు. పీతల్లో చాలా రకాలు ఉంటాయి. ఇష్టాన్ని బట్టి పీతలను ఇగురు, పులుసు, వేపుడు, పీతల కేక్ వంటివి తయారు చేసుకోవచ్చు. ఎన్ని రకాలుగా చేసినా.. పీతల పులుసు రుచే వేరు. పీతల పులుసుకు ప్రత్యేకత ఉంది. పీతల్లో చుక్క పీతలు, నీటి పీతలు, పోతు పీతలు, గుడ్డు పీతలు ఉంటాయి. వీటిలో గుడ్డు పీతలు పులుసుకు బాగా పనికివస్తాయి. పీత పైభాగంలో డెక్కల పక్కగా ఉన్న భాగాన్ని కొద్దిగా పగులగొడితే సింధూరం లాంటి రంగుతో ఒక పదార్థం బయటకు వస్తుంది. ఇది గుడ్డు పీతకింద లెక్క. ఈ పీతలతో పులుసు ఎక్కువగా చేస్తారు. పీతలను డొప్పలు తీసేసి, కాళ్లు తొలగించి, పీతను రెండు ముక్కలుగా కట్ చేస్తారు. గుడ్డుగా చెప్పే పదార్థాన్ని వేరుగా తీసి ఉంచుతారు. ఈ పీతల్లో ఉట్టి చింతపండు పులుసు, కొత్తిమీర, తెల్ల వంకాయను నాలుగు భాగాలుగా చీరికలుగా కట్ చేసి, ముక్కలను వేరు చేయకుండా ఉంచాలి. పీతల కూర మధ్యరకంగా ఉడికే సమయంలో చింతపండు పులుసు వేయాలి. ఇదే సమయంలో వంకాయ ముక్కలు, పొడుగు పచ్చిమిరపకాయలు చీరికలుగా కోసి వేయాలి. పులుసును దింపే సమయంలో కొత్తిమీర వేయాలి. వేడివేడి పులుసును వేడి వేడి అన్నంతో కలుపుకొని తినాలి. చుక్కల పీతలు అంత రుచిగా ఉండవు. డెక్కలు పెద్దవిగా ఉన్న పీతలు ముక్కలు పెద్దగా వచ్చినా గుడ్డు పీతలతో పోలిస్తే రుచి తక్కువే. అంతే కాకుండా పీతను వేపుడుగా పెట్టుకుంటారు. ఇటీవల కాలంలో పీత కేక్ కర్రీ వచ్చింది. పీత లోపల గుజ్జును పూర్తిగా డొప్ప దెబ్బతినకుండా బయటకు తీసి ఆ గుజ్జులో మషాలా దట్టించి తిరిగి డొప్పలోకి కూరి సన్నని సెగపై ఉడకబెడతారు.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న గుడ్డు పీతలు

తేనెటీగల పెంపకానికి ప్రోత్సాహం

- మిశ్రమ, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించండి
- ప్రపంచ తేనెటీగల దినోత్సవంలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ వీసీ డాక్టర్ చిరంజీవి చౌదరి

తాడేపల్లిగూడెం :

మిశ్రమ, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ఆచరించడం ద్వారా రైతులు పెట్టుబడులు తగ్గించుకోవాలని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ వీసీ డాక్టర్ చిరంజీవి చౌదరి పిలుపునిచ్చారు. వెంకట్రామన్నగూడెంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నామని, తేనెటీగల ద్వారా జరిగే పరపరాగ సంపర్కం వల్ల ఉత్పత్తిలో పెరుగుదలతో పాటు, నాణ్యత కూడా మెరుగవుతుందన్నారు. రైతుల కోసం ఉద్యాన శాఖ నిర్వహించే ప్రదర్శనలు, కార్యక్రమాల్లో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. తేనెటీగల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి రైతు ఐదుగురు రైతులను తేనెటీగల పెంపకం వైపు ప్రోత్సహించాలన్నారు. విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ ఆర్ వీఎస్‌కే.రెడ్డి మాట్లాడుతూ కేవీకేలో 2015 నుంచి తేనెటీగల పెంపకంపై శిక్షణ, ప్రదర్శన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇప్పటివరకు 220 మంది గిరిజన, గ్రామీణ రైతులకు శిక్షణ ఇచ్చినట్టు చెప్పారు. బుట్టాయగూడెం, కుక్కునూరు మండలాల్లో ఎనిమిది గ్రామాల నుంచి వంద గిరిజన కుటుంబాలకు శిక్షణతో పాటు తేనెటీగలను ఇచ్చి, వారిని సంఘంగా ఏర్పాటు చేసి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్.బి.శ్రీనివాసులు మాట్లాడుతూ శాస్త్రవేత్తలు, అధికారులు సూచించిన విధంగా పురుగుమందులను వాడడం ద్వారా పర్యావరణానికి, అదే విధంగా తేనెటీగలకు హాని కలగకుండా దిగుబడులు పొందాలన్నారు. పరిశోధన సంచాలకులు డాక్టర్ జె.దిలీప్‌బాబు మాట్లాడుతూ ఆర్‌కేవీవై కింద కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా తేనెటీగల పెంపకంపై శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఉద్యాన పంటల్లో పరాగ సంపర్కానికి తేనెటీగల ప్రాముఖ్యత అనే అంశంపై అవగాహన కల్పించారు. ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, విజయనగరం జిల్లాల నుంచి రైతులు హాజరయ్యారు. డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ డి.శ్రీహరి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎ.సుజాత, ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ కె.ఉమాజ్యోతి. పాలకమండలి సభ్యులు డాక్టర్.డి.వెంకటస్వామి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.రమాదేవి, సీనియర్ శాస్త్రవేత్త కేవీకే హెడ్, డాక్టర్ ఇ.కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ తేనెటీగల దినోత్సవ కార్యక్రమంలో బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న వీసీ డాక్టర్ చిరంజీవి చౌదరి



కార్యక్రమానికి హాజరైన ఐదు జిల్లాల రైతులు



తేనెను పరిశీలిస్తున్న వీసీ, ఇతర అధికారులు